
మాజీ సీఎంల కుట్ర
పాచికలు పారటం లేదు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక


హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో
కలపడం తథ్యం : మంత్రి పొన్నం

సంపుటి : 03 సంచిక : 327 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, ఆదివారం 11-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## 'అమ్మవారి ఆలయంలో వెంటనే శుద్ధి కార్యక్రమం చేపట్టాలి'



- కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వరుసగా అపశ్రుతులు జరుగుతుండటంపై వెంటనే శుద్ధి కార్యక్రమం చేపట్టాలని వైఎస్సార్‌సీపీ గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్ డిమాండ్ చేశారు.
- ప్రచారం మీద ఉన్న శ్రద్ధ.. పవిత్రతను కాపాడటం లేదా ఈవో గారు అంటూ పోతిన మహేష్ ప్రశ్నించారు.

## ఏపీకి పెట్టుబడులు రావడానికి

# 3 ప్రధాన కారణాలివే

**పుణే పబ్లిక్ పాలసీ ఫెస్టివల్ కు హాజరైన నారా లోకేశ్**

**టెక్నాలజీతో పాలనలో విప్లవం**

**రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వాల కొనసాగింపు అత్యంత కీలకం**

ఫిబ్రవరిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు వేగంగా అడుగులు

రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వాల కొనసాగింపు ఎంతో కీలకమని, గత ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల (పీపీఏ) రద్దు వంటి నిర్ణయాల వల్ల చాలా కంపెనీలు భయపడి పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.

సుస్థిర పాలన ఆవశ్యకతను ప్రజలు గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.

పుణేలోని గోఖలే ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనమిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పబ్లిక్ పాలసీ ఫెస్టివల్లో లోకేశ్ కీలకోపన్యాసం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు క్యూ కట్టడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని లోకేశ్ వివరించారు.

"మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం.



"మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం. రెండోది 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ణ. పరిశ్రమలతో ఒప్పందం కుదిరిన తర్వాత, ఆ ప్రాజెక్టును మా సొంతదిగా భావించి వేగంగా అనుమతులు ఇస్తున్నాం.

రాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వాల కొనసాగింపు ఎంతో కీలకమని, గత ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల (పీపీఏ) రద్దు వంటి **మిగతా 2లో**

## వైద్య రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం



- రాష్ట్రంలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.
- పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు నియోజకవర్గంలో పర్యటించారు.
- పర్యటనలో భాగంగా పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలోని ఆయుర్వేద ఆసుపత్రి అదనపు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. **మిగతా 2లో**

## మదురోలా పుతిన్‌ను కూడా పట్టుకుంటారా?

వెనెజువెలా మాజీ అధ్యక్షుడు మదురోను అరెస్ట్ చేసిన అమెరికా

పుతిన్‌కు కూడా ఇదే గతి పట్టాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సూచన




వెనెజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా బలగాలు అనూహ్య రీతిలో అరెస్ట్ చేయడం అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. **మిగతా 2లో**

## భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా.. నాకు నోబెల్ రావాలి

తన జోక్యం వల్లే కోటి మంది ప్రాణాలు దక్కాయన్న ట్రంప్

8 దేశాల మధ్య యుద్ధాలను పరిష్కరించినా గుర్తింపు దక్కలేదని ఆవేదన



భారత్-పాకిస్థాన్ మధ్య 2025లో తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలను తానే అడ్డుకున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. **మిగతా 2లో**

## దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా

# నియమించి నాశనం చేశారు

తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ కుట్ర పన్నుతోందని మంత్రి ఆరోపణ

కూటమి ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శ

ముక్కోటి ఏకాదశి నాడు తొక్కిసలాట జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారని ఫైర్

గత ఐదేళ్లలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారని తీవ్ర విమర్శలు

దేవుడిని రాజకీయాలకు వాడుకోవద్దని వైసీపీ నేతలకు మంత్రి హితవు



తిరుమల పవిత్రతను లక్ష్యంగా చేసుకుని, కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు వైసీపీ ముష్కర మూక విష ప్రచారం చేస్తోందని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతోందని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ తిరుమల క్షేత్రాన్ని భ్రష్టు పట్టించిందని, ఇప్పుడు కూడా తమ నీచ రాజకీయాలను వీడటం లేదని ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా **మిగతా 2లో**

అందులో సంక్షేమ పథకాల కింద డీబీటీ ద్వారా ప్రజలకు రూ.2.73 లక్షల కోట్లు జమ

మేం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 90.87 శాతం రెండేళ్ల తిరక్కుండానే అప్పు చేసిన చంద్రబాబు సర్కార్

రూ.3.02 లక్షల కోట్లు అప్పు చేసినా ప్రజలకు చేసిన మంచేమీ లేదు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ రద్దు.. సూపర్ సిక్స్ ఊసే లేదు

పైగా రిజిస్ట్రేషన్ చార్జీలు 50% పెంపు.. వాహనాల కొనుగోళ్లపై రోడ్ సెస్.. గ్రామాల్లో తాగునీటిపైనా చార్జీలు

ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లేటరైట్ ఇలా ప్రతిదీ కుంభకోణం

ఎక్కడ చూసినా పేకాట క్లబ్బులు, ప్రతి ఊళ్లో రేషన్ మాఫియా, ప్రతి పనికీ లంచం

'మా ప్రభుత్వంలో ప్రతి ఏటా సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసి, దాన్ని క్రమం తప్పకుండా అమలు చేశాం.

అదే ఇప్పుడున్న చంద్రబాబు అప్పులు తెచ్చుకోవడానికి క్యాలెండర్ విడుదల చేస్తున్నారు' అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దునుమాడారు.

తమ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే.. రెండేళ్లు కూడా తిరక్కముందే రూ.3.02 లక్షల కోట్లు.. అంటే తాము ఐదేళ్లలో చేసిన అప్పులో 90.87 శాతం అప్పును చంద్రబాబు ప్రభుత్వం ఈ 18 నెలల్లోనే చేసేసిందంటూ కాగ్ నివేదికల్లో గణాంకాలను చూపుతూ కడిగిపారేశారు.

## మాది సంక్షేమ క్యాలెండర్..బాబుది

# అప్పుల క్యాలెండర్

**చంద్రబాబు సర్కారుపై మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపాటు**

**ఐదేళ్లలో మేం చేసిన అప్పులు రూ.3.31 లక్షల కోట్లు**

**రూ.20,135 కోట్ల మేర విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు**

**మేం సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసి క్రమం తప్పకుండా అమలు చేశాం**

**ఇప్పుడు బాబు అప్పులు చేయడానికి క్యాలెండర్ విడుదల చేస్తున్నారు**



'మా ప్రభుత్వంలో ప్రతి ఏటా సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసి, దాన్ని క్రమం తప్పకుండా అమలు చేశాం. అదే ఇప్పుడున్న చంద్రబాబు అప్పులు తెచ్చుకోవడానికి క్యాలెండర్ విడుదల చేస్తున్నారు' అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దునుమాడారు. తమ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో రూ. 3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే.. రెండేళ్లు కూడా తిరక్కముందే రూ. 3.02 లక్షల కోట్లు.. అంటే తాము ఐదేళ్లలో చేసిన అప్పులో 90.87 శాతం అప్పును చంద్రబాబు ప్రభుత్వం ఈ 18 నెలల్లోనే చేసేసిందంటూ కాగ్ నివేదికల్లో **మిగతా 2లో**

## బెంగళూరులో జగన్ ఆస్తులు: యనమల సంచలన ఆరోపణలు



- ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బెంగళూరు లో ఉంటున్న విషయం తెలిసిందే. అయితే ఇలా ఉండటంపై మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రశ్నల వర్షం కురిపించారు.
- అంతేకాదు అక్రమ ఆస్తులు దాచుకునేందుకే ఆ రాష్ట్రంలో జగన్ ఉంటున్నారని ఆరోపించారు.
- ఏపీలో రాజకీయం చేస్తూ జగన్ బెంగళూరులో ఉంటున్నారని సెటైర్లు వేశారు. **మిగతా 2లో**

## యువతలో కసి ఉండాలి.. చరిత్రకు ప్రతీకారం తీర్చుకోవాలి



- ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ల ప్రారంభోత్సవంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సక్తికర వ్యాఖ్యలు చేశారు.
- మనకు లభించిన స్వాతంత్ర్యం వెనుక పూర్వీకుల ఎన్నో త్యాగాలు ఉన్నాయని, వారు ఎన్నో అవమానాలను, నిస్సహాయతను భరించారని గుర్తు చేశారు.

## కళారూపాలను కాపాడటం, ప్రోత్సహించడం మన అందరి బాధ్యత

**కళాకారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు**

పిఠాపురంలోని ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ కళాశాల మైదానంలో పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి.

అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనలను, కళా ఖండాలను, సాంస్కృతిక ప్రదర్శనలను చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.



పిఠాపురంలోని ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ కళాశాల మైదానంలో పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి.ప్రారంభమైన ఈ ఉత్సవాలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ **మిగతా 2లో**

## అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు.. ఎవరూ లేని

# ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు

**కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత సజ్జల విమర్శలు**

రాష్ట్ర ప్రయోజనాలను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న సజ్జల

లక్ష కోట్ల బడ్జెట్ సాధ్యం కాదని 2019లోనే జగన్ చెప్పారని వెల్లడి

అమరావతి టెండర్లను కొన్ని కంపెనీలకే ఇచ్చారని ఆరోపణ



వైసీపీ అధినేత జగన్ ఎప్పుడూ అమరావతిని వ్యతిరేకించలేదని... అమరావతి రైతుల పక్షానే ఆయన మాట్లాడారని ఆ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను ఎలా దెబ్బతీస్తోందో ప్రజలు గమనించాలని కోరారు. **మిగతా 2లో**

అఖండ భూమి



## మదురోలా పుతిన్‌ను కూడా పట్టుకుంటారా?

కారకాస్‌లోని ఆయన నివాసంపై గత వారం మెరుపుదాడి చేసి, మదురోను పట్టుకుని న్యూయార్క్ జైలుకు తరలించారు. ఈ ఘటన అమెరికా-రష్యా సంబంధాలపై కొత్త చర్చకు దారితీసింది. మదురో అరెస్ట్‌ను ఉద్దేశించి, "ఒక నియంతతో ఇలాగే వ్యవహరించాలి, తదుపరి ఏం చేయాలో అమెరికాకు తెలుసు" అంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.అయితే, జెలెన్‌స్కీ అభిప్రాయంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విభేదించారు. పుతిన్‌ను అరెస్ట్ చేయాల్సిన అవసరం రాదని స్పష్టం చేశారు. "పుతిన్ విషయంలో నేను చాలా నిరాశకు గురయ్యాను. కానీ, ఆయనతో మాకు ఎప్పుడూ మంచి సంబంధాలే ఉన్నాయి. ఆయన్ను బలవంతంగా పట్టుకోవాల్సిన అవసరం వస్తుందని నేను అనుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపలేకపోయినందుకు విచారం వ్యక్తం చేస్తూ, తాను ఇప్పటికే 8 యుద్ధాలను పరిష్కరించానని గుర్తుచేశారు.

## భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా.. నాకు నోబెల్ రావాలి

వైట్‌హౌస్‌లో చమురు సంస్థల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జోక్యం లేకపోతే ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరిగేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ప్రధాని స్వయంగా తన వద్దకు వచ్చి.. ట్రంప్ చొరవ వల్ల కనీసం కోటి మంది ప్రాణాలు దక్కాయని బహిరంగ ప్రకటన చేశారని ఆయన గుర్తుచేశారు.తన హయాంలో ఇప్పటివరకు ఎనిమిది పెద్ద యుద్ధాలను పరిష్కరించానని ట్రంప్ చెప్పుకొచ్చారు. "చరిత్రలో నాకంటే ఎక్కువగా నోబెల్ శాంతి బహుమతికి అర్హులు ఎవరూ లేరు. 30 ఏళ్లుగా నలుగుతున్న సమస్యలను కూడా నేను పరిష్కరించాను. భారత్-పాక్ మధ్య అప్పటికే ఎనిమిది యుద్ధ విమానాలు కూలిపోయాయి, పరిస్థితి అదుపు తప్పుతున్న వేళ నేను రంగంలోకి దిగి యుద్ధం రాకుండా ఆపాను" అని వివరించారు. శాంతి బహుమతుల కంటే ప్రాణాలు కాపాడటమే తనకు ముఖ్యమని, తాను కోట్ల మందిని కాపాడానని పేర్కొన్నారు.

## బెంగళూరులో జగన్ ఆస్తులు: యనమల సంచలన ఆరోపణలు

ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బెంగళూరు లో ఉంటున్న విషయం తెలిసిందే. అయితే ఇలా ఉండటంపై మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రశ్నల వర్షం కురిపించారు.అంతేకాదు అక్రమ ఆస్తులు దాచుకునేందుకే ఆ రాష్ట్రంలో జగన్ ఉంటున్నారని ఆరోపించారు. ఏపీలో రాజకీయం చేస్తూ జగన్ బెంగళూరులో ఉంటున్నారని సెటైర్లు వేశారు. ఆస్తులు దాచిపెట్టుకుంటున్నారు కాబట్టే జగన్ అక్కడ ఉంటున్నారని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని యనమల నిలదీశారు.కాగా గత ఐదేళ్లలో అప్పటి ప్రతిపక్ష నేత, టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ నాయకుల ఇదే రకమైన విమర్శలు కురిపించారు. హైదరాబాద్‌లో చంద్రబాబు ఉంటారని, అమరావతిలో ఇల్లు కూడా లేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కూటమి నాయకులు కూడా జగన్ పై అదే విధంగా విమర్శలు కురిపిస్తున్నారు. ఏపీలో కాకుండా బెంగళూరులో ఉంటున్నారని విమర్శిస్తున్నారు.

## యువతలో కసి ఉండాలి..
## చరిత్రకు ప్రతీకారం తీర్చుకోవాలి

ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ప్రారంభోత్సవంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సక్తికర వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మనకు లభించిన స్వాతంత్ర్యం వెనుక పూర్వీకుల ఎన్నో త్యాగాలు ఉన్నాయని, వారు ఎన్నో అవమానాలను, నిస్సహాయతను భరించారని గుర్తు చేశారు. మన కళ్ల ముందే దేవాలయాలు కొల్లగొట్టబడ్డాయని, నాగరికత ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువతలో ఒక "అగ్ని" రగులుతూ ఉండాలని పిలుపునిచ్చిన ఆయన, "ప్రతీకారం" అనేది వినడానికి సరైన పదం కాకపోయినా, అది ఒక శక్తివంతమైన బలమని వ్యాఖ్యానించారు. మన చరిత్రకు ప్రతీకారం తీర్చుకునేలా.. మన హక్కులు, సిద్ధాంతాల పునాదులపై ఒక గొప్ప, శక్తివంతమైన భారతాన్ని నిర్మించాలని ఆయన యువతకు ఉద్బోధించారు.ప్రపంచం వెనుకబడి ఉన్న సమయంలోనే భారత్ అత్యున్నత నాగరికతను కలిగి ఉందని, మనం ఎప్పుడు ఏ దేశంపై దాడి చేయలేదని, ఎవరి దేవాలయాలను ధ్వంసం చేయలేదని దోవల్ స్పష్టం చేశారు. అయితే, ఆనాడు మన భద్రతకు పొంచి ఉన్న ముప్పులను గుర్తించడంలో విఫలమయ్యామని, మన ఉదాసీనత వల్లే చరిత్ర మనకు గుణపాఠం నేర్పిందని పేర్కొన్నారు.

## వైద్య రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం

రాష్ట్రంలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలోని ఆయుర్వేద ఆసుపత్రి అదనపు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి సమీక్షించారు. అనంతరం జిన్నూరులో ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచామన్నారు. ఆయుర్వేద, అల్లోపతి వైద్య సేవలు రెండింటికీ సమాన ప్రాముఖ్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.అదే విధంగా పాలకొల్లు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పనుల్లో నాణ్యత, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి మాటే లేదని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు కూడా విధ్వంసం చేశారని విమర్శించారు.

## 'అమ్మవారి ఆలయంలో వెంటనే శుద్ధి కార్యక్రమం చేపట్టాలి'

విజయవాడ: కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వరుసగా అపశ్రుతులు జరుగుతుండటంపై వెంటనే శుద్ధి కార్యక్రమం చేపట్టాలని వైఎస్సార్‌సీపీ గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్ డిమాండ్ చేశారు.ప్రచారం మీద ఉన్న శ్రద్ధ.. పవిత్రతను కాపాడటం లేదా ఈవో గారు అంటూ పోతిన మహేష్ ప్రశ్నించారు. 'కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వరుసగా అపశ్రుతులు జరుగుతున్నాయి. అమ్మవారి ఆలయంలో వెంటనే శుద్ధి కార్యక్రమం చేపట్టాలి.వైదిక కమిటీ ఏం చేస్తుంది?, ఆలయంలో సెక్యూరిటీ ఏం చేస్తుంది? తనిఖీలు గాలికి వదిలేశారా? అని నిలదీశారు.

పోతిన మహేష్ లేవెనెత్తిన అంశాలు..

1. అమ్మవారి ఆలయంలో కరెంట్ బిల్లు చెల్లించలేదని విద్యుత్ సరఫరా నిలిపివేయడం అమ్మవారికి చీకటిలోనే నైవేద్యం సమర్పించే దుస్థితికి చేరుకోవడం
2. అన్న ప్రసాదంలో పనిచేసే వర్కర్లకు రోజువారి వేతనం అన్నదాన సర్వీస్ కాంట్రాక్టర్ తక్కువగా చెల్లిస్తున్నారని ఆలయంలోనే ఆందోళన చేసిన సంఘటన
3. విశిష్ట పూజలకు ఉపయోగించే పాలల్లో పురుగులు
4. అమ్మవారి గర్భగుడికి అతి చేరువలోనే కేక్ కటింగ్ కార్యక్రమం
5. ఒక అమ్మవారి ఆలయంలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి హిందూ దేవాలయాల లో వరుసగా అపచారాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలతో పాటు మిగిలిన దేవాలయాల్లో కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి ఇవన్నీ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అధికారుల అవినీతి వలన అని స్పష్టంగా చెప్పగలం 6. అమ్మవారి ఆలయం లో కమిషనర్ గారు కొన్ని నిర్ణయాలను వ్యతిరేకించినా జూ గారు కాంట్రాక్టర్ లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటారు స్టాండింగ్ కౌన్సిల్ మరియు అసిస్టెంట్ కమిషనర్ కోర్ట్ వారికి నిజాలు తెలియజేయరా?తిరుమలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతిసారి ఏదో ఒక అపశ్రుతి అపచారం జరుగుతూనే ఉంది మద్యం మాంసాహారం చెప్పులు వేసుకుని ప్రధాన ఆలయ ద్వారా వరకు వెళ్లడం తొక్కిసలాట ఘటనలు మరణాలు సంభవించడం అనేకం ఈ రోజున ప్రభుత్వంలో ఉన్న టీటీడీ సభ్యుడు జంగా కృష్ణమూర్తి ఆలయ అధికారులకు వ్యతిరేకంగా స్టేట్మెంట్లు ఇచ్చి మరీ రాజీనామా చేశారు అంటే కూటమి ప్రభుత్వ వైఫల్యం తిరుమలలో అధికారుల అవినీతి ఆధిపత్యం ఏ స్థాయిలో ఉందో హిందూ భక్తులు అర్థం చేసుకోవచ్చు.

## మాజీ సీఎంల కుట్ర పాచికలు పారటం లేదు

తెలుగు రాష్ట్రాల సీఎంలపై సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.నీటి వాటాల పంపిణీ విషయంలో వారు వ్యవహరిస్తున్న తీరును ఆయన అభినందించారు. తెలుగు రాష్ట్రాల సీఎంల అభిప్రాయాలు తెలుగుజాతి గౌరవం పెంచేలా ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలుగువారి ప్రయోజనాల కోసమే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తపన పడుతున్నట్లు స్పష్టమవుతోందన్నారు. రాష్ట్రాలుగా విడిపోయినా అన్నదమ్ముల్లా కలిసి ఉందాం అనే స్ఫూర్తిని వీరు చాటుతుంటే మాజీ ముఖ్యమంత్రులు ఓర్వలేకపోతున్నారని విమర్శలను గుప్పించారు.విద్వేషాలు రెచ్చకొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలనే మాజీ సీఎంల కుట్ర పాచికలు పారటం లేదని స్పష్టం చేశారు. విజ్ఞులైన తెలుగు ప్రజలు స్వార్థ రాజకీయాల ట్రాప్ లో పడేంత అమాయకులైతే కాదన్నారు.

## హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడం తథ్యం : మంత్రి పొన్నం

ప్రజల మనోభావాలకు విరుద్ధంగా గత ప్రభుత్వం హుస్నాబాద్‌ను బలవంతంగా సిద్ధిపేట జిల్లాలో కలిపిందని, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.శనివారం హుస్నాబాద్‌లో అర్బన్ ఫారెస్ట్ పార్కుకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, హుస్నాబాద్ కరీంనగర్ జిల్లాలోనే ఉండాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని గుర్తు చేశారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఇక్కడి అంబేద్కర్ సర్కిల్‌లో ప్రజలకు ఇచ్చిన హామీని ఆయన ప్రస్తావించారు.

# మాది సంక్షేమ క్యాలెండర్..బాబుది అప్పుల క్యాలెండర్

గణాంకాలను చూపుతూ కడిగిపారేశారు. ఇన్ని అప్పులు చేస్తున్న చంద్రబాబు ప్రజలకేమైనా మేలు చేశాడా? అంటే అదీ లేదన్నారు.తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లేకుండా పోయాయని, వైఎస్సార్‌సీపీ హయాంలో అమలైన పథకాలన్నీ రద్దు చేసేశారని నిప్పులు చెరిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ గాలికి పోయాయని ఎద్దేవా చేశారు. రైతులు, విద్యార్థులు, అక్కచెల్లెమ్మలు, ఉద్యోగులకు దిక్కులేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు దాదాపుగా రూ.30 వేల కోట్లు బకాయి పడిందని చెప్పారు. నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, పీఆర్సీ ఊసే లేదన్నారు. ఇక సరెండర్ లీవుల గురించి చెప్పాల్సిన పనే లేదన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే..

ఆశ్చర్యం కలిగించేలా అప్పులు

చంద్రబాబు పదే పదే తప్పులు చేస్తూ.. మరో వైపు దు?రష్ప్రచారం చేస్తుంటారు. వైఎస్సార్‌సీపీ హయాంలో రూ.10 లక్షల కోట్ల నుంచి రూ.14 లక్షల కోట్ల మేర అప్పులు చేసేశారని ఎన్నికలకు ముందు దు?రష్ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబును ఎవరైనా గిల్లినా, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఎందుకు ఇవ్వడం లేదని నిలదీసినా, ఉద్యోగులు సమ్మెల్లోకి వెళ్లినా మళ్లీ మనమే గుర్తుకొస్తాం. అసెంబ్లీలో ఒకటి చెబుతారు. ప్రభుత్వ రికార్డుల్లో ఒకటి చూపుతారు. బహిరంగ సభల్లో ఇంకో మాట మాట్లాడతారు. 2014లో బాబు గద్దెనెక్కే నాటికి ప్రభుత్వ అప్పులు, రాష్ట్ర ప్రభుత్వ హామీతో తీసుకున్న అప్పులు, హామీ లేని రుణాలు అన్నీ కలిపి రూ.1,40,717 కోట్లు ఉన్నాయి. ఈ అప్పులు చంద్రబాబు దిగిపోయే నాటికి రూ.3,90,247 కోట్లకు చేరాయి. ఈ లెక్కన ఆయన రూ.2,49,530 కోట్లు అప్పు చేశారు. అంటే.. చంద్రబాబు సర్కార్ హయాంలో రుణాల సగటు వార్షిక వృద్ధి రేటు(సీఏజీఆర్) 22.63 శాతం నమోదైంది. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.3,31,671 కోట్లు అప్పు చేశాం. ఈ లెక్కన గమనిస్తే అప్పుల్లో సీఏజీఆర్ 13.57 శాతం మాత్రమే ఉంది.

ప్రజలపై విపరీతంగా బాదుడు

చంద్రబాబు ఓ వైపు అప్పులు చేస్తూనే, మరో వైపు ప్రజల మీద విపరీతంగా బాదేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఐదేళ్లపాటు కరెంటు చార్జీలు పెంచనని చంద్రబాబు అన్నారు. కానీ, రెండేళ్లు కూడా గడవకుండానే ఏకంగా రూ.20,135 కోట్ల కరెంటు చార్జీలు బాదారు. ట్రూ అప్, ఇంకా రకరకాల చార్జీల పేరిట భారం మోపుతున్నారు. ఇంధనం, విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు (ఫ్యూయల్, పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జెస్ట్‌మెంట్ -- ఎఫ్‌పీపీసీఏ) కింద 2024 నవంబర్ 29న రూ.9,412 కోట్లు, 2024 అక్టోబర్ 25న మరో రూ.6,072 కోట్లు, 2025 సెపె?టంబర్ 27న మరో రూ.1863 కోట్లు, ప్రామిజనల్ ఎఫ్‌పీపీసీఏ చార్జెస్ కింద మరో రూ.2,787 కోట్లు వెరసి రూ.20,135 కోట్ల విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు. రిజిస్ట్రేషన్ చార్జీలు 50% పెంచారు. దీంతో భూములు కొనాలంటేనే షాక్ కొట్టే పరిస్థితి. గ్రామాల్లో ప్రజలు తాగే తాగునీటిపైనా చార్జీలు వసూలు చేస్తున్నారు. తాజాగా కొత్తుగా వాహనాల కొనుగోళ్లపై రోడ్ సెస్ వేశారు. ఓ వైపు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించింది. వాళ్లు తగ్గించిన పన్ను మొత్తాన్ని రహదారి సుంకం రూపంలో వీళ్లు మళ్లీ వేస్తున్నారు. అన్ని రకాల రోడ్లకూ టోల్ గేట్లు పెట్టి వసూలు చేయడం ఒక వడ్డన అయితే, రోడ్ సెస్ పేరిట వాహనాల మీద వడ్డిస్తున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం వీళ్ల జేబుల్లోకి పోతోంది. మేము చేసిన రూ.3.31 లక్షల కోట్ల అప్పుల్లో రూ.2.73 లక్షల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) కింద ప్రజలకు అందించిన ఘనత మాది. డీబీటీ కింద ఎవరికి ఇచ్చామో పేరు, ఆధార్, బ్యాంక్ ఖాతాతో సహా పూర్తి వివరాలు అందిస్తాం. మేం ఐదేళ్లలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే, కేవలం రెండేళ్లు కూడా తిరక్కుండానే బాబు రూ.రూ.3,02,303 కోట్లు అప్పు చేశారు. అంటే మేం ఐదేళ్లలో చేసిన అప్పులో 90.87 శాతం ఇప్పటికే చేసేశారు. మరోవైపు వచ్చే మూడు నెలల కాలంలో మరో రూ.11 వేల కోట్లు అప్పు చేయడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ముందు ప్రతిపాదన పెట్టారు. అప్పులు తేవడంలో ఓ పద్ధతి పాడు లేకుండా పోయింది. రాజ్యాంగాన్ని కూడా ఉల్లంఘిస్తున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన ఆదాయం వీళ్ల జేబుల్లోకి పోతోంది. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లేటరైట్ ఇలా ప్రతిదీ కుంభకోణం అయిపోయింది. రాష్ట్రంలో గ్రామ గ్రామాన మద్యం మాఫియా కనిపిస్తోంది. కమీషన్ల కోసం అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) రూపంలో కుంభకోణాలు చేస్తున్నారు. ప్రతి ఊళ్లో రేషన్ మాఫియా, ఎక్కడ చూసినా పేకాట క్లబ్బులు దర్శనమిస్తున్నాయి. ఏ పనికి అయినా సరే కింది నుంచి పైదాక లంచం ముట్టజెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. - వైఎస్ జగన్

తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావడం లేదు. బ్యాంకుల నుంచి రుణాలే కాదు.. కేంద్రం నుంచి ఆర్థిక సహకారం కూడా అందకుండా పోతోంది.

# ఏపీకి పెట్టుబడులు రావడానికి 3 ప్రధాన కారణాలివే

నిర్ణయాల వల్ల చాలా కంపెనీలు భయపడి పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సుస్థిర పాలన ఆవశ్యకతను ప్రజలు గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. పుణేలోని గోఖలే ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనమిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పబ్లిక్ పాలసీ ఫెస్టివల్లో లోకేశ్ కీలకోపన్యాసం చేశారు.

పరిశ్రమలు రావడానికి మూడు కారణాలు

ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు క్యూ కట్టడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని లోకేశ్ వివరించారు. "మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం. రెండోది 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. పరిశ్రమలతో ఒప్పందం కుదిరిన తర్వాత, ఆ ప్రాజెక్టును మా సొంతదిగా భావించి వేగంగా అనుమతులు ఇస్తున్నాం. మూడోది రాష్ట్రంలో, కేంద్రంలో 'నమో' (నాయుడు, మోదీ) నేతృత్వంలోని డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అని తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ అధినేత ఆదిత్య మిట్టల్‌తో ఒకేఒక్క జూమ్ కాల్ మాట్లాడి, వారి సమస్యను 24 గంటల్లో పరిష్కరించడం వల్లే దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీకి తీసుకురాగలిగామని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు పనులు ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు.పరిపాలనలో టెక్నాలజీని వినియోగిస్తూ విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. "మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 36 శాఖలకు చెందిన వెయ్యి రకాల సేవలను అందిస్తున్నాం. ఏఐ టెక్నాలజీతో మంగళగిరిలో స్కిల్ సెన్సస్ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాం. త్వరలోనే భూ రికార్డులను కూడా బ్లాక్‌చైన్ టెక్నాలజీపైకి తీసుకొచ్చి, 24 గంటల్లో టైటిల్ మార్పు చేసేలా కసరత్తు చేస్తున్నాం" అని వివరించారు.

'లిఫ్ట్ పాలసీతో పరిశ్రమల వెల్లువ

ఐటీ పరిశ్రమలను ఆకర్షించేందుకు 'లిఫ్ట్ పాలసీని తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు. ఒక ఎకరాకు 500 ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు 99 పైసలకే భూమి కేటాయించేలా ఈ విధానాన్ని రూపొందించామని, కాగ్నిజెంట్ రాకతో పరిశ్రమల ప్రవాహం మొదలైందని చెప్పారు. పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను తానే స్వయంగా 26 వాట్సాప్ గ్రూపుల ద్వారా పర్యవేక్షిస్తున్నానని అన్నారు.

సీఎం డ్రీమ్ ప్రాజెక్ట్ క్వాంటమ్ వ్యాలీ

ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్వాంటమ్ వ్యాలీ అత్యంత ఇష్టమైన ప్రాజెక్ట్ అని లోకేశ్ అభివర్ణించారు. అమరావతిలో ఏర్పాటు కానున్న ఈ వ్యాలీ దేశానికే దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఐఐటీ మద్రాస్ వంటి సంస్థలను ఏకతాటిపైకి తెచ్చి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌ను అమలు చేసేందుకు యువ మంత్రుల బృందంతో కలిసికట్టుగా పనిచేస్తున్నామని, రాష్ట్రానికి భారీగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) ఆకర్షించడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. పురపాలికల్లో గులాబీ జెండాలనెగుర వేసేందుకు కృషి చేయాలని జరిగిన సమావేశంలో కరీంనగర్ జిల్లా బీఆర్‌ఎస్ ముఖ్య నేతలకు దిశా నిర్దేశం చేశారు. అన్ని జిల్లాల నేతలతోనూ రోజువారీ సమావేశమవుతామని ఆయన తెలిపారు.. తమ పరిధిలోని మునిసిపాలిటీలు, నగర పాలక సంస్థ ఎన్నికలకు తాము సిద్ధమని కేటీఆర్‌కు కరీంనగర్ జిల్లా బీఆర్‌ఎస్ నేతలు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండున్నర దశాబ్దాలుగా పార్టీ వెంట నిలిచిన కరీంనగర్.. బీఆర్ఎ?అబశ్రీశ్రీసకు కంచుకోట అని అభివర్ణించారు. అధికార పార్టీ ప్రలోభాలకు గురి చేసినా, అడ్డదారులు తొక్కినా.. పంచాయతీ ఎన్నికల్లో 4000కి పైగా పంచాయతీల్లో బీఆర్‌ఎస్ గెలవడం రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖ చిత్రానికి స్పష్టమైన సంకేతమన్నారు. గ్రామాలు, పట్టణాలకతీతంగా ప్రజలు గులాబీ జెండా వైపు చూస్తున్నారన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలను వివరించి ప్రజల్లో చైతన్యం తేవాలని కేటీఆర్ పేర్కొన్నారు.హైదరాబాద్‌కే తలమానికంగా ఉన్న దేశంలోని ఏకైక ఉర్దూ యూనివర్శిటీని నిర్వీర్యం చేయడానికి కాంగ్రెస్ సర్కారు ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో శు క్రవారం మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులతో కేటీఆర్ సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని అక్రమంగా తీసుకుని రియల్ ఎస్టేట్ అవసరాలకు వినియోగించాలని చూస్తున్నారని మండి పడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పుకొనే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమేనా..? వారిని కాపాడటమా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది.

# కళారూపాలను కాపాడటం, ప్రోత్సహించడం మన అందరి బాధ్యత

ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనలను, కళా ఖండాలను, సాంస్కృతిక ప్రదర్శనలను చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అయితే ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భూమికను పోషిస్తున్న కళాకారులను ఎక్స్ వేదికగా పేరుపేరునా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. తెలుగువారికే ప్రత్యేకమైన సంప్రదాయ జానపద, శాస్త్రీయ నృత్యకళారూపాలతో వారు సందర్శకులను, వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారని కొనియాడారు.సత్యసాయి జిల్లాకు చెందిన ఉరుములు కళారూపాన్ని ముందుండి నడిపించిన ఎస్. వరప్రసాద్, కర్నూలు జిల్లా నుంచి గురువయ్యలు కళారూపంతో అలరించిన జె. మల్లికార్జున, లంబాడీ నృత్యంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జి.సునీత, కృష్ణా జిల్లా సంప్రదాయమైన డప్పులు కళారూపాన్ని ఘనంగా ప్రదర్శించిన వి.రాజీవ్ బాబు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన తప్పెటగుళ్లు ద్వారా జానపద వైభవాన్ని చాటిన కె. మల్లేశ్వర రావులకు ధన్యవాదాలను తెలియజేశారు.విజయనగరం జిల్లా సంప్రదాయ పులివేషాలతో సంబరాన్ని రెట్టింపు చేసిన కె. అప్పారావు, అల్లూరి సీతారామరాజు జిల్లా - అరకు లోయ ప్రాంతానికి చెందిన ధింస నృత్యంతో ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించిన పొద్దు అర్జున్, కృష్ణా-గోదావరి ప్రాంతంకు చెందిన కోలాటం కళారూపంతో మహిళా శక్తిని చాటిన అంజలి, విజయనగరం జిల్లా రేలారే రేలా జానపద గీతాలతో మధురానుభూతిని కలిగించిన టి. రవిప్రసాద్, పోలవరం ప్రాంతంకు చెందిన కొమ్ముకొయ్య కళారూపాన్ని సమర్థంగా ప్రదర్శించిన బృందాన్ని అభినందించారు.,కోనసీమకు చెందిన సంప్రదాయ గరగలు కళారూపంతో సంప్రదాయాన్ని నిలిపిన రాజ్‌కుమార్, హరిదాసులు - గంగిరెద్దు కళారూపంతో భక్తి రసాన్ని నింపిన సతీష్, గారడి కళారూపాన్ని శక్తివంతంగా ప్రదర్శించిన సుబ్రహ్మణ్యం, కూచిపూడి, ఫోక్ డాన్స్, వోకల్ ప్రదర్శనలతో శాస్త్రీయ వైభవాన్ని చాటిన పి. శ్రీనివాస్ శర్మ, రఘుకులతిలక రామ లాంటి భక్తి భావ గీతాలతో హృదయాలను గెలిచిన కొండల స్వామి, కేరళ రాష్ట్రంకు చెందిన కలరిపయట్టు మార్షల్ ఆర్ట్‌తో రోమాంచిత క్షణాలు అందించిన విజయ్ కుమార్, సినీ సంగీత విభావరిలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన సత్య టీమ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.మన కళలు, మన సంస్కృతి - ఇవే మన అసలైన సంపద అని తెలిపారు. ఇలాంటి కళారూపాలను కాపాడటం, ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.వెళ్లే దమ్ము లేదా అని మాజీమంత్రి, బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు 'ఎక్స్‌లో ప్రశ్నించారు.నాడు ఎన్నికల సమయంలో ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ముఖం చూపడం లేదని ప్రశ్నించారు. వేలాది మంది పోలీసుల బందోబస్తు మధ్య సినిమా థియేటర్ వెళ్లే సమయం ఉన్న సీఎంకు నిరుద్యోగులను కలిసే సమయం లేదా? అని నిలదీశారు. సినిమా థియేటర్ పక్కనే అశోక్‌నగర్ లైబ్రరీ ఉన్నదని తెలిపారు.లైబ్రరీకి వెళ్లకుండా తోక ముడుచుకొని పారిపోయారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని.. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వనే లేదని తెలిపారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులను నమ్మించారని.. ఇప్పుడు నయవంచన చేశారని ఆరోపించారు. సర్పం చ్ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తూ... బతు కమ్మ చీరలు ఇచ్చిన వారు ఆ చీరలు కట్టుకొని వచ్చి ఓట్లు వేయాలని కోరినట్లు మాజీ మంత్రి హరీష్ అన్నారు.

# అమరావతిని జగన్ వ్యతిరేకించలేదు.. ఎవరూ లేని ప్రాంతంలో కడుతున్నారనే చెప్పారు

చంద్రబాబు పాలన వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రబాబు వద్ద సరైన సమాధానం లేదని విమర్శించారు. అదే సమయంలో జగన్ అమరావతి అంశంపై లేవనెత్తిన ప్రశ్నలకు ఇప్పటికీ ప్రభుత్వం సమాధానం చెప్పలేదని అన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో తొలి దశలో 50 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు సరైన న్యాయం చేయలేదని సజ్జల పేర్కొన్నారు. మొదటి దశ రైతుల సమస్యలను పరిష్కరించకుండానే రెండో దశ భూసేకరణకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. ఇది తప్పుకాదా? అని ప్రశ్నించారు. రైతులకు ఇస్తున్న రిటర్న్ ప్లాట్లకు కనీస మౌలిక వసతులు కూడా లేవని, ఆ ప్లాట్ల వద్దకు వెళ్లేందుకు సరైన రోడ్లు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు.50 వేల ఎకరాల్లో రాజధానిని అభివృద్ధి చేయాలంటే లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతాయని, అప్పటి పరిస్థితుల్లో అంత భారీ పెట్టుబడి సాధ్యం కాదని జగన్ 2019లోనే చెప్పారని అన్నారు. ఇప్పుడు మరో 50 వేల ఎకరాలు సేకరిస్తే మొత్తం రెండు లక్షల కోట్ల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రాధాన్యతల ప్రకారం రైతులకు న్యాయం చేయడం లేదని విమర్శించారు.సచివాలయ భవనాలు 50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామని చెబుతున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీ కేవలం 10 లక్షల చదరపు అడుగులు మాత్రమే ఉండగా, పార్లమెంట్ కూడా సుమారు 7 లక్షల చదరపు అడుగులే అని పోల్చి చెప్పారు. ఒక్కో చదరపు అడుగుకు 12 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని, ఇది ప్రజాధనాన్ని వృథ చేయడమేనని సజ్జల వ్యాఖ్యానించారు.అమరావతి పేరుతో తమవాళ్లకు లాభాలు చేకూరుస్తూ దోచిపెడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రైతుల బాధలు పట్టించుకోకుండా ఇతర అంశాలపై మాత్రమే ప్రభుత్వం ప్రశ్నలు ఎదుర్కొంటోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ గురించి అడిగితే సమాధానాలు లేవని, కానీ అమరావతిపై రైతుల పక్షాన మాట్లాడితే ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అమరావతిని 'మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్‌గా మార్చారని వ్యాఖ్యానించారు.జగన్ అమరావతిలో స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్నారని... చంద్రబాబు మాత్రం పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారని సజ్జల ఎద్దేవా చేశారు. డీసెంట్రలైజేషన్ అన్నప్పటికీ జగన్ అమరావతిని పూర్తిగా వదిలిపెట్టలేదని... ఆయన మాటలను కూటమి నేతలు కావాలనే వక్రీకరిస్తున్నారని అన్నారు. అమరావతి టెండర్లలో కూడా కొన్ని కంపెనీలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న సంస్థలకే మళ్లీ టెండర్లు కట్టబెడుతున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు అమరావతిలో ఉండే అవకాశం ఉన్నప్పటికీ... హడావుడిగా అమరావతికి వచ్చారని అన్నారు. చేసిన తప్పులు బయటపడతాయనే భయంతోనే ఇలా చేశారని వ్యాఖ్యానించారు.ఎవరూ లేని ప్రాంతంలో రాజధాని కడుతున్నారని... వైజాగ్ అయితే వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకే అక్కడికి వెళ్లాలని జగన్ చెప్పారని సజ్జల అన్నారు. వైజాగ్‌ను గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన జగన్ మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయని, కూటమి ప్రభుత్వం కూడా వైజాగ్‌లో పనులు చేస్తూనే ఉందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా నియమించి నాశనం చేశారు

కోట్లాది మంది హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి సుభాష్ విమర్శించారు. దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా నియమించి, దర్శనాలను వ్యాపారంగా మార్చే వారిని పాలకమండలిలోకి తీసుకురావడం ద్వారా తిరుమల పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. గతంలో కొందరు నేతలు తమ అనుచరులతో కలిసి... డబ్బులు తీసుకుని 30-40 మందిని దర్శనాలకు తీసుకెళ్లిన ఘటనలు బహిరంగ రహస్యమని అన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తూ వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించారని తెలిపారు.ఇటీవల ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా, ఎక్కడా చిన్న అపశ్రుతి లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్తర ద్వార దర్శనం జరిగిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఒక చిన్న ఫోటోను అడ్డం పెట్టుకుని వైసీపీ నేతలు, వారి అనుబంధ మీడియా తొక్కిసలాట జరుగుతోందంటూ భయాన్ని సృష్టించేందుకు ప్రయత్నించాయని, ఇది పూర్తిగా విష ప్రచారమేనని మండిపడ్డారు. శ్రీవారి దర్శనం, ప్రసాదం విషయంలో చిన్న పొరపాటు జరిగినా హిందువులు తమ ఇంట్లో జరిగినట్టే భావిస్తారనే స్పృహ వైసీపీకి లేకపోవడం దారుణమన్నారు. లడ్డూ ప్రసాదం, కల్తీ నెయ్యి విషయంలో సిట్ విచారణలో బంగారం, నగదు పట్టుబడినప్పుడు నాటి ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా మాట్లాడటం హిందూ ధర్మంపై ఆయనకున్న గౌరవాన్ని తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు.వైకుంఠ ఏకాదశి నాడు ప్రశాంతంగా జరిగిన దర్శన క్రమాన్ని చెడగొట్టేందుకు భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు తిరుమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి, సాక్షి మీడియా ద్వారా దుష్ప్రచారం చేయించారని మంత్రి సుభాష్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తర్వాత భూమన ప్రెస్ ముందుకు వచ్చి ఏడుపు నటించడం సిగ్గుచేటన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం వైసీపీ దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ద్రాక్షారామం, కపిలేశ్వర ఆలయాల్లో శాస్త్రబద్ధంగా జరిగిన పునఃప్రతిష్టలకు కూడా రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేశారని విమర్శించారు.గత వైసీపీ హయాంలో ఆలయాల పేరుతో అక్రమ వసూళ్లు, నకిలీ ఖాతాలు, రథల నిర్మాణం పేరుతో చెక్కుల దుర్వినియోగం జరిగాయని, విజిలెన్స్ విచారణలో అధికారులు సస్పెండ్ అయ్యారని గుర్తు చేశారు. బంగారు చీరల వ్యవహారం, తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడీ వంటి అనేక అవినీతి ఘటనలు వారి పాలనలోనే జరిగాయని, కోట్ల రూపాయల విలువైన తలనీలాలు అక్రమంగా విదేశాలకు తరలించిన కేసులు కూడా ఉన్నాయని తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి ఆలయంలో ఫీడ్‌బ్యాక్ బుక్స్ ఏర్పాటు చేయగా 99 శాతం సానుకూల స్పందన వచ్చిందని మంత్రి చెప్పారు. ఈసారి దుర్గమ్మ ఆలయానికి 16 లక్షల మంది భక్తులు వచ్చినా, వీఐపీ దర్శనాలు తగ్గించడంతో తోపులాట లేకుండా దర్శనం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్, ఫాస్ట్‌ట్యాగ్ డేటా ఆధారంగా కుట్రదారులను క్షణాల్లో పట్టుకుంటున్నామని హెచ్చరించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు దేవుడి పట్ల భయం, భక్తితో వ్యవహరించాలని, ఆలయాలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సూచించారు.

## నంద్యాలకు రైల్వే పిట్ లైన్ కోసం ప్రత్యేక కృషి

నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి.శబరి....

రైల్వే పిట్ లైన వల్ల నంద్యాల వాసులకు ఉద్యోగ, ఉపాధి...

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి..



**నందికొట్కూరు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** నంద్యాలకు రైల్వే పిట్ లైన్ (లేదా వాషింగ్ పిట్ లైన్) కోసం ప్రత్యేక కృషి చేస్తున్నానని, ఇప్పటికే ఈ విషయం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తెచ్చానని, వీటిపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని రైల్వేశాఖ ఉన్నతాధికారులను కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆదేశించినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం తెలిపారు. రైల్వే పిట్ లైన్ వల్ల నంద్యాల వాసులకు ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని, రైల్వే పిట్ లైన్ (లేదా వాషింగ్ పిట్ లైన్ )అనేది ఒక నియమించబడిన ట్రాక్, తరచుగా పట్టాల క్రింద ఒక తనిఖీ గొయ్యి ఉంటుంది, ఇది ప్రయాణీకుల కోచ్‌లు లేదా లోకోమోటివ్‌ల యొక్క సాధారణ శుభ్రపరచడం, తనిఖీ, పరీక్ష చిన్న నిర్వహణ కోసం ఉపయోగించబడుతుంది, దీని వలన సిబ్బంది రైలు కింద వైపులా సులభంగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది, కడగడం, బోగీలను తనిఖీ చేయడం, తదుపరి ప్రయాణానికి ముందు భద్రతను నిర్ధారించడం వంటి పనులు చేస్తారు. కోచింగ్ డిపోలలో మొత్తం రేక్‌లకు సమర్థవంతంగా సేవ చేయడానికి, టర్నరౌండ్ సమయాన్ని తగ్గించడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఇవి కీలకమైనవి. నంద్యాలలో ఈ పిట్ లైన్ ఏర్పాటు వల్ల వందల మంది స్థానికులకు కూడా ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## నేటి నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు




**మహమ్మదాబాద్. జనవరి 10. (అఖండ భూమి న్యూస్ ) :** మహమ్మదాబాద్ మండలం మంగంపేట్ తండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా నేటి నుంచి రెండు రోజుల పాటు (ఈనెల 11, 12) నాయక్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని సంఘం సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ప్రారంభ కార్యక్రమానికిఅబశ్రీశ్రీ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి విచ్చేయున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి 11,111, రెండవ బహుమతి 5,555 మూడవ బహుమతి 2,222 అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

## శ్రీశైలం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా వసుధకుందుర్తి నృత్యాల డాన్సు అకాడమీ, హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో గణపతి తాళం, శివాష్టకం, ఓం నమశ్శివాయ, అయిగిరినందిని తదితర గీతాలకు షణ్ముఖశ్రీ, ధాత్రి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగాశ్రీ వైష్ణవి నాట్యశాల ట్రస్ట్, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రం వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ,బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## మేలుకొలుపులో పాల్గొన్న నర్సీపట్నం జనసేన ఇంచార్జ్ సూరి చంద్ర



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చెర్లోపాలెం గ్రామపంచాయతీ శివారు లక్ష్మం పురం గ్రామంలో శనివారం మేలుకొలుపు కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజన్న వీర సూరిచంద్ర పాల్గొని స్వామివారి పల్లకిని పట్టుకొని గ్రామపరవీధుల్లో స్వామివారి సంకీర్తనలతో హరి భజనలు చేస్తూ గ్రామపురవీధుల్లో మేలుకొలుపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామములో గల భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్వామివారి వడిని స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు

## అంగరంగం వైభవంగా జాతీయ స్థాయి ఎడ్ల పందాల

పుల్లల చెరువు వైఎస్సార్ సీపీ నాయకులు మొగలాలి



**పుల్లల చెరువు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొనిఈ నెల పండుగ 12 వ తేదీన యర్రగొండపాలెం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరగబోయే జాతీయ స్థాయి ఎడ్ల పందాల పోటీలను వీక్షించేందుకు పుల్లలచెరువు వైఎస్సార్సీపీ. నాయకులు మౌలాలి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరూ ఎడ్ల పందాలు పోటీలను చూసి ఆనందించి వియవంతం చేయాలని ఆయన కోరారు. సంక్రాంతి పండుగ వేళ ప్రతి రైతు ఆనందంగా సంతోషంగా ఉండాలని ఉద్దేశించి ఈ ఎడ్ల పందాలు పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ పోటీలను తిలకించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## కందులు కొనుగోలు కార్యక్రమంలో రైతుల సహకరించాలి గుంతకల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మల్లికార్జున మరియు డైరెక్టర్ వీరాంజనేయులు...



**జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** రైతులు పండించిన కందులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నిన్నటి నుంచి అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు కందులను కొనుగోలు కార్యక్రమం ప్రారంభమైనదని ముఖ్యంగా రైతులు స్థానిక గ్రామ సచివాలయంలో పంట నమోదు చేసుకుని టోకెన్ ప్రకారం గుంతకల్లు మార్కెట్ యార్డ్ కు కందులను తీసుకురావాలని ఈరోజు నుంచి రవాణా కూడా జరుగుతుందని రైతులు అధైర్య పడకుండా ప్రతి గింజను వృధా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పై కంది కొనుగోలు మద్దతు క్వింటాం ధర 8000 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో రైతులకు తమ పంట డబ్బులను చెల్లిస్తామని రైతులకు మార్కెట్ యార్డ్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో గుంతకల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మల్లికార్జున మరియు డైరెక్టర్ వీరాంజనేయులు మరియు ఇతర గ్రామాల నుండి వచ్చిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి



**నంద్యాల బ్యూరో ఇన్చార్జి మధు అఖండ భూమి బనగానపల్లె న్యూస్ జనవరి 10:** యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ రాయలసీమ జోన్ కన్వీనర్ శేషపాణి యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను రాయలసీమ జోన్ కన్వీనర్ శేషపాణి, నంద్యాల జిల్లా కన్వీనర్ పెరుగు శివకృష్ణ యాదవ్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు యాదవ్, సమాజ్ వాది పార్టీ రాయలసీమ ఇన్చార్జి పాండురంగ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ జి. మద్దయ్య యాదవ్, మండల అధ్యక్షులు ఘన మద్దిలేటి యాదవ్ ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్ లాయర్ మధు యాదవ్, యాదవ సంఘం నాయకులు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శేషపాని యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, జనాభాలో అధికంగా ఉన్న యాదవులను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని విమర్శించారు. యాదవ్ లు ఐకమత్యంతో తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యతోనే యాదవుల అభివృద్ధి సాధ్యమని తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం యాదవులకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్ బాబు యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ మండల ఉపాధ్యక్షులు పర్లపాటి చంద్రుడు యాదవ్, నాగశేషుడు యాదవ్, కార్యదర్శులు గోపాల్ రాజు యాదవ్, రామచంద్రుడు యాదవ్, నాయకులు మనోహర్ యాదవ్, నందవరం బాల వెంకటేశ్వర్లు యాదవ్ ,శీలమన్న యాదవ్, సాయి తేజ యాదవ్, మల్లికార్జున యాదవ్ పవన్ కుమార్ యాదవ్ రామచంద్రుడు యాదవ్, రామ వెంకటేశ్వర్లు యాదవ్, మల్లేశ్వరుడు యాదవ్, వెంగన్న యాదవ్, మద్దిలేటి యాదవ్, పేరం చిన్న నరసింహుడు యాదవ్, గార్లదిన్నె సుబ్బారెడ్డి యాదవ్, శంకర్ యాదవ్ ,వెంకటేశ్వర్లు యాదవ్ ,రమణ యాదవ్, గురుశేఖర్ యాదవ్ బాల తిమ్మయ్య యాదవ్,ఆంజనేయులు యాదవ్, బాల ఆంజనేయులు యాదవ్, హరికృష్ణ యాదవ్, తిరుపాల్ యాదవ్, సురేష్ యాదవ్, కొండారెడ్డి యాదవ్, ఎల్లా కృష్ణుడు యాదవ్ దేవేంద్ర యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తూర్పు ప్రాతకోట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయండి

పలుచాని. మహేశ్వర్ రెడ్డి (పగిడ్యాల మండలం టిడిపి కన్వీనర్)

**నందికొట్కూరు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం తూర్పు ప్రాంత కోటకు పాత పేరుగా వీరనారాయణపురం గ్రామముగా పిలువబడేది, అనంతరం పూర్వం కలరా వ్యాధి రావడంతో వీరనారాయణపురం ఆ గ్రామం నుండి వదిలి ఒక కోటలో గ్రామస్తులు తలదాచుకున్నారు. ఆ కోట చుట్టూ గ్రామం నిర్వహించుకున్న గ్రామమే ప్రాతకోటగా గ్రామముగా పిలువబడినది. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గ్రామం నీటిముంపునకు గురై సర్వం కోల్పోయారు. అనంతరం ఆరు కిలోమీటర్ల సమీపంలో మళ్లీ కొత్త గ్రామాలుగా తూర్పు ప్రాంత కోట, పడమర ప్రాతకోటగా ఏర్పడ్డాయి. ఈగ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. తెలుగు క్యాలెండర్ ప్రకారంగా విశ్వ వసు నామ సంవత్సరం శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి దేవాలయంలో జరిగే సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు పలుచాని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ ఆలయ యొక్క విశిష్టత రాష్ట్రంలో సంక్రాంతి సంబరాలు ఇక్కడి నుంచే ప్రారంభమవుతాయని, 13వ తేదీన గంగా నాగేశ్వర స్వామి పెళ్ళికొడుకుగా 12 శిరస్సుల నాగేంద్ర స్వామి వాహనంపై గ్రామంలోని పురవీధులలో గుండా మేళతాళాలతో ఊరేగిస్తారు. అందులోనే భాగంగానే ఈనెల 14వ తేదీ పూజ హోమం శ్రీ గంగా కళ్యాణ మహోత్సవం పార్వతి నాగేశ్వర కళ్యాణ మహోత్సవం 15వ తేదీన ఉదయం నుండి పూజలు నిర్వహిస్తూ మేళ తాళాలతో పురోహితుల మధ్య అంగరంగ వైభవంగా రథోత్సవం కార్యక్రమం నిర్వహించబడును, ఈ యొక్క ఆలయంలో మాస శివరాత్రి నందు సంతానము లేనివారు ఈ ఆలయంలో కుజదోష పూజలు సతీ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల యొక్క నమ్మకం, ఈ ఆలయంలో పూజలు చేసుకున్న భక్తాదులకు సంతానం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ యొక్క ఆలయంలోని రథోత్సవం పై అష్టాదశ శక్తి పీఠాలు మరియు జ్యోతిర్లింగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, ఈ ఆలయ ప్రాంగణంలో పుష్కరిని విగ్రహం ఉన్నది. ఈ విగ్రహాన్ని పురావస్తు శాఖ వారు గుర్తించారు. అందులో భాగంగానే తుంగభద్ర పుష్కరాలు 2008 సంవత్సరంలో ప్రభుత్వం వారు నిర్వహించారు. స్నానాలు నిర్వహిస్తే సుఖసంతోషాలు వెలువెత్తుతాయని భక్తుల నమ్మకం, ఈ కార్యక్రమాల కు ముఖ్య అతిథులుగా తన స్వగ్రామమైన అమరావతి హైకోర్టు జడ్జి హరినాథ్ రెడ్డి పాల్గొంటారు. ఆయనతోపాటు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరితారెడ్డి, నంద్యాల టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరు. వెంకటరెడ్డి, పగిడ్యాల మండల కన్వీనర్ పలు చాని మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొంటారు. కావున బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలి అని పలుచాని. మహేశ్వర్ రెడ్డి కోరడం జరిగింది.



# కొందుర్గు ప్రీమియర్ లీగ్ సీజన్ 6 క్రికెట్ టోర్నమెంట్

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి








**కొందూర్ . జనవరి 10. అఖండ భూమి న్యూస్:** షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని ఆధ్వర్యంలో నిర్వహించిన కొందుర్గు ప్రీమియర్ లీగ్ సీజన్ 6 క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బేన కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి . ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే గార్లను శాలువతో బొకేతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన మండల నాయకులు, క్రీడాకారులు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువత కృషి పట్టుదలతో కష్టపడి క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు లభిస్తుందని అన్నారు, క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, అవి ఆరోగ్యకరమైన జీవితానికి, విజయవంతమైన భవిష్యత్తుకు పునాది వేస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి వంటివి సాధించవచ్చని, ఇవి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడతాయని అన్నారు. అంతేకాకుండా జిల్లా స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలని తెలిపారు, యువతకు తన పూర్తిసహకరం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ టోర్నమెంట్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రమేష్ గౌడ్, కేకే కృష్ణ, మాజీ సర్పంచ్ యద్దయ్య మరియు ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు మరియు కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల యువకులు, క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన : గుండా మనోహర్











ఎంపికైన 150 మంది విద్యార్థులకు 50 రోజుల రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ

మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాల ప్రభుత్వ పాఠశాలల నుండి 750 మంది విద్యార్థుల హాజరు





**మహబూబ్ నగర్. జనవరి 10. (అఖండ భూమి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారికి ఉన్నత విద్యా అవకాశాలు అందించాలనే దృఢ సంకల్పంతో మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన లభించిందని మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వంత నిధులతో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక శిక్షణ శిబిరానికి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడం కోసం ఈ అర్హత (స్క్రీనింగ్) పరీక్షను నిర్వహించినట్లు ఆయన వివరించారు. అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి, 50 రోజులపాటు పూర్తిస్థాయి రెసిడెన్షియల్ విధానంలో నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు, వారికి మంచి పౌష్టికాహారం, వసతి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని స్థానిక మాడ్రన్ స్కూల్‌లో ఈ స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించగా, విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని గుండా మనోహర్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు చొప్పున మొత్తం 750 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఉన్న పోటీ సామర్థ్యం, ప్రతిభకు స్పష్టమైన నిదర్శనమని ఆయన అన్నారు గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందితే జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించగలరనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, వారికి మరింత లోతైన, లక్ష్యోన్నతమైన శిక్షణ అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ పరీక్షలో మెరిట్ సాధించిన 150 మంది విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా, 50 రోజులపాటు పూర్తి రెసిడెన్షియల్ విధానంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ప్రత్యేకంగా రూపొందించిన అకడమిక్ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, పరిశుభ్రమైన వసతి సదుపాయాలు, క్రమశిక్షణతో కూడిన విద్యావాతావరణం కల్పించడంతో పాటు, గణితం, సైన్స్, లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఐఐటి లో సీటు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ శిక్షణ శిబిరం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక సమానత్వం పెంపొందడంతో పాటు, మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని గుండా మనోహర్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ తరహా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలన్న ఆలోచన ఎమ్మెల్యే కి ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాన్ని రెండవ పట్టణ సీఐ జియాయుద్దీన్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్క్రీనింగ్ పరీక్షను వందేమాతరం ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సొంబూపాల్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# జాతీయస్థాయి ఎడ్ల పందాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**యర్రగొండపాలెం అనంత జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం లో సంక్రాంతి పండుగ సందర్భంగా రేపటి నుండి వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నారు.ఈ ఎడ్ల పందాలను నాలుగు కేటగిరలలో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గెలుపొందిన ఎద్దులతో పాటు పందాలలో పాల్గొన్న ఎద్దులకు కూడా ప్రోత్సహకంగా 15 లక్షల రూపాయలు నగదును బహుమతిగా అందచేయునట్లు చెప్పారు. తెలుగు రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పండుగకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో యర్రగొండపాలెం కి అంతటి పేరు వచ్చే విధంగా ఈ జాతీయ ఎడ్ల పందాలను నిర్వహిస్తామని చెప్పారు.పద్యాలు జరిగే మైదానాన్ని పరిశీలించారు. వాలంటీర్లకు ఇచ్చే టీ షర్టులను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా నిర్వహించే ఈ ఎడ్ల పోటీలను వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు భోజన సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారథులు హాజరు అవ్వనట్లు చెప్పారు.నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి రెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసిలు భాస్కర్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వ్యాగ్య నాయక్, కన్వీనర్లు ముసలారెడ్డి దోమకాల వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచులు తమ్మినేని.సత్తిరెడ్డి,అరుణాబాయి, మహిళా నాయకురాలు సరళ కుమారి ఎంపీటీసీలు వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం లో సంక్రాంతి పండుగ సందర్భంగా రేపటి నుండి వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నారు.వాస్తవాలకు ప్రతిరూపం ఆంధ్రప్రభ నూతన క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ఎరిక్షన్ బాబు యర్రగొండపాలెం, డిసెంబ ర్ 3 0 (ఆంధ్రప్రభ): వాస్తవ కథనాలకు ఆంధ్రప్ర భ దినపత్రిక ప్రతిరూపం అని నియో జకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో మంగళవారం ఎరిక్షన్ బాబు ఆంధ్రప్రభ 2026 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. నిజాలను ప్రజలకు నిర్భ యంగా చేరవేయాలని అందుకు జర్న లిస్టు లు కూడా నిజాయతీగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల టీడీపీ కన్వీనర్లు పోట్ల గోవిందు, మేకల వల రాజు,మెట్టు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చేకూరి సుబ్బారావు, పెరు మాళ్ళ మల్లికార్జున రావు, శనగ నారాయణ రెడ్డి, బివి సుబ్బారెడ్డి, కందుల నారాయణ రెడ్డి,కేసనపల్లి మల్లి కార్జున ,మెడబలిమి అచ్యుత రావు, యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్ గర్నిపూడి కోటేశ్,ప ఎల్లలచెరువు మండల రిపోర్టర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. అలాగే తహసీ ల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ యు విజయ్ భాస్కర్, ఆర్ఎ షేక్ సర్దార్ బాషా చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విఆరలు రాంబాబు,పోతులురయ్య, చెన్నయ్య, సత్యనారాయణ, ప్రసాద్, సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# సంక్రాంతి జాతీయ స్థాయి ఎడ్ల పందాలను తిలగించేందుకు పిలుపు



పుల్లల చెరువు మండల వైఎస్ఆర్సిపి

## అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు

**పుల్లల చెరువు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భం గా వైఎస్సార్ సీపీ శాసనసభ్యులు ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక పుల్లలచె రువు రోడ్డులోని పార్కుకు సమీపంలో ఉన్న స్థలంలో జాతీయ స్థాయి ఎడ్ల పందేలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించే ఎడ్లపందే లను తిలకించేందుకు రావాలని వైఎస్సార్ సీపీ పుల్లల చెరువు మండల అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సందర్భంగా దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ . 4 విభాగాలుగా జరిగే ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్తోపాటు తెలం గాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల నుం చి ఎడ్లు పాల్గొంటున్నాయని వారు తెలిపారు. ఈ ఎడ్ల పోటీలకు గాను వివిధ సైజుల్లో బండలను ఏర్పాటు చేశారు. సీనియర్ ఎద్దుల పోటీలకు 2100 కిలోలు, న్యూ కేటగిరీ ఎద్దుల పోటీలకు 1,500 కిలోలు, 6 పండ్ల ఎద్దుల విభాగం పోటీలకు 1,200 కిలోలు, 2 పండ్ల విభాగం పోటీలకు 800 కిలోల బరువున్న బం డలను సిద్ధం చేశారు. ఒక్కో విభాగంలో 9 నగదు బహుమతులు అందజేయనున్నారు. ఎద్దుల విడిది కోసం టెంట్లు ఏర్పాటు చేశారు. పందేలు జరిగే సమయంలో ఎటువంటి తోపులాట, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఎద్దుల పోటీలను తిలకించేలా గ్యాలరీలు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా, రాష్ట్రంలో ఉన్న ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. కాగా ఈ నెల 14వ తేదీన మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి ఆర్కే రోజా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.శ్యామల పర్యవేక్షిస్తారని వారు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొని సంబరాలును తిలకించాలని కోరుకుంటూ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు..

# నీరు నాగరికతల అవినాభావ సంబంధంపై కనీస స్పృహ లేని అజ్ఞాని జగన్

## జగన్ రాజధాని రైతుల ఊసెత్తడం

## ముమ్మాటికీ కుట్ర రాజకీయమే ప్రత్తిపాటి..

**చిలకలూరిపేట జనవరి 10 (అఖండ భూమి న్యూస్):**"భూసేకరణ ముసుగులో అమరావతిపై జగన్, వైసీపీ దుష్ప్రచారం.. ఆ పార్టీ నిలకడలేమికి, అస్థిత్వం, అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. దేశంలో ఒక సిద్ధాంతం, నీతినియమం లేని పార్టీ వైసీపీ ఒక్కటే. ప్రజాక్షేమం కోరే పార్టీలు ఎల్లప్పుడూ నిబద్ధతతో కూడిన నియమావళి, క్రమశిక్షణతో కూడిన భావజాలం.. ప్రజాహితంతో నిండిన సిద్ధాంతాల ప్రాతిపదికనే రాజకీయాలు చేస్తుంటాయి. అందుకు విరుద్ధంగా జగన్ పార్టీ వ్యవహరిస్తోంది. గాలివాటుగా ఎప్పటికప్పుడు, అవసరాలకు అనుగుణంగా రంగులు, వేషాలు మారుస్తూ, ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతున్న పార్టీ వైసీపీ. ఐదేళ్ల పాలనలో ప్రజారాజధానిని ప్రపంచపటంలో లేకుండా ప్రయత్నించిన, భూములిచ్చిన రైతుల, మహిళలపై దారుణంగా దమనకాండకు పాల్పడిన జగన్, వైసీపీప్రభుత్వం నేడు రైతుల ఊసెత్తడం.. ముమ్మాటికీ కుట్ర రాజకీయమే. నీటికి, నాగరితకు అవినాభావ సంబంధం ఉంటుందనే కనీస స్పృహ లేని వారు రాష్ట్రంలో రాజకీయ నాయకులుగా చలామణి కావడం నిజంగా సిగ్గుపడాల్సిన అంశం. జగన్..వైసీపీనేతల కంటే శాపగ్రస్తులైన పరమానందయ్య శిష్యులు వందరెట్లు నయం. ప్రజలిచ్చిన 11 నెంబర్ షాక్ ట్రీట్ మెంట్ తో వారి మెదళ్లు మొద్దుబారిపోయినట్టున్నాయి. నీటి వనరులు పుష్కల లభ్యతతో అభివృద్ధి వేగం పుంజుకుంటుందనే కనీస ఆలోచన లేకుండా జగన్ అమరావతిపై చేస్తున్న దుష్ప్రచారం ఆయన అజ్ఞానానికి, అథోగతి



ఆలోచనలకు నిదర్శనం.

**దేశంలో రాజధానులన్నీ నదుల పక్కనే ఉన్నాయి...**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని రాజధానులు నదుల చెంతనే ఉన్నాయి. అమెరికా (వాషింగ్టన్ : పొటోమాక్ నది) ఫ్రాన్స్ (పారిస్ : సైన్ నది), ఇండోనేషియా, ఆస్ట్రేలియా (కాన్ బెరా : మోలోంగ్ నది), ఇటలీ (రోమ్ : టైబర్ నది), యూకే (లండన్ : థేమ్స్ నది) వంటి ప్రధాన దేశాల రాజధానులన్నీ నదుల పక్కనే ఉండటం గమనించాల్సిన విషయం. అలానే భారత్ లో దేశ రాజధాని ఢిల్లీ సహా, శ్రీ నగర్, లక్నో, పాట్నా, భోపాల్, జైపూర్, గాంధీనగర్, ముంబై, తిరువనంతపురం వంటి ప్రధాన నగరాలన్నీ నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఏర్పడ్డాయి. జగన్ వారానికి 4 రోజులు విశ్రాంతి తీసుకునే బెంగుళూరు కూడా కావేరీ పరీవాహక ప్రాంతమైన వృషభావతి నదీ చెంతనే ఉందనే విషయం ఆయనకు తెలియకపోవచ్చు. ఎన్నో దేశాలు తమ భౌగోళిక, చారిత్రక స్థితిగతులు, వాతావరణ అంశాలను భిన్నంగా, నదీతీర ప్రాంతాలనే రాజధానులుగా ఎంపిక చేయడం ఆయా దేశ పాలకుల దూరదృష్టి నిర్ణయాల్లో భాగమనే చెప్పాలి. ప్రజల జీవనశైలి మెరుగుపడి, తమ దేశం త్వరితగతిన అభివృద్ధి చెందాలనే బృహత్తర లక్ష్యంతోనే వారు అలా చేశారనేది కాదనలేని నిజం. నీటి అవసరాలతో పాటు, పర్యావరణ, భూ వాతావరణంలో సంభవించే మార్పుల ప్రభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొకూడదనేది కూడా మరో కీలకాంశం.

**నదీ సమీప రాజధానులే పాలనకు, ప్రగతికి అత్యంత అనుకూలం..**

సముద్రాల కంటే నదుల సమీపాన ఉన్న రాజధానులే నివాసానికి, పాలనకు, ప్రగతికి అత్యంత అనుకూలం. ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులతో నానాటికీ పెరిగే సముద్ర మట్టాల వల్ల ఎప్పటికైనా ప్రమాదమే ఎక్కువ. ఇలాంటి విషయాలపై అవగాహన, కనీస ఆలోచన లేని జగన్.. నోరుంది.. దాని వాచాలత్వాన్ని ప్రజలకు చేరవేసే అవినీతి మీడియా చేతిలో ఉందని అడ్డగోలుగా మాట్లాడేస్తున్నాడు. అంతటితో ఆగకుండా..తానే జ్ఞానిని, అపర మేథవినని నిస్సిగ్గుగా, సమర్థించుకుంటూ తన బుద్ధి, బుర్రలేని చేష్టలు, మాటలు ప్రజలూ చూడటం ఆయన అవివేకానికి, ఆత్మన్యూనతాభావానికి పరాకాష్ట." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కష్టపడి పని చేసే వారికి టీడీపీ పార్టీ లో గుర్తింపు తథ్యం



కూటమి కార్యకర్తలకు గుర్తింపుతో ఘన సన్మానం.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** పార్టీకి విధేయతగా ఉంటూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు టీడీపీ ఎల్లపుడూ గుర్తించడమే కాక తగిన నామినేటెడ్ పదవులు అందించిన ఘనత పాడేరు నియోజక వర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కే దక్కిందని టీడీపీ సీనియర్ నాయకులు, చింతపల్లి మార్కెట్ కమిటీ డైరక్టర్ పేది రెడ్డి బేతాళ్ళుడు కార్యకర్తల హర్ష ధ్వనుల మధ్య అన్నారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో శనివారం నియోజక వర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు సుధీర్ఘ కాలంగా టీడీపీ కూటమి పార్టీలలో కష్టపడి పనిచేసి పార్టీలో గుర్తింపు పొందిన కార్యకర్తలకు, నాయకులకు ఈ సందర్భంగా ఘనంగా దూశాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజేంద్రపాలెం సర్పంచ్ పిటా సింహాచలం, బీజేపీ నాయకులు మెడిబోయిన చక్రరావు, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిలో ఊర్మిళ, డైరెక్టర్లు రాజేశ్వరి, వరలక్ష్మి, బండారు సాంబమూర్తి, తోకలా దేవితో పాటు చింతపల్లి మండలానికి చెందిన డైరెక్టర్లు చెన్నకేశవ నాయుడు, సేవా ఈశ్వరమ్మ, బేతాళుడు స్టానిక మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొరబాబు బీజేపీ నాయకులు చంద్రరావు, అబ్బాయి నాయుడు వంటి వారికి వీరి చేతుల మీదుగా వీరందరికీ ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బేతాళుడు, తోట దొరబాబు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో అన్నీ పంచాయితీల్లో టీడీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు కష్టపడి పనిచేసి విజయకేతనం ఎగురవేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలాన్ని ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్న పథకాలను ఇంటింటా ప్రచారం చేయటం ద్వారా ప్రజలకు వివరిస్తూ ముందుండాలని దొరబాబు పిలుపు నిచ్చారు.ఈ విస్కృత స్థాయి టీడీపీ కూటమి పార్టీ ల సమావేశానికి చింతపల్లి, కొయ్యూరు మండలాలకు చెందిన నాయకులు టీడీపీ పార్టీ అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, గాం రమాదేవి, జోగేంద్ర, లోతా రాజబాబు, దేముడు,కూనిసెట్టి చంద్రరావు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖండ భూమి దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల కోసమే

### తెలుగుదేశం పార్టీ నాయకులు మంతెన కృష్ణమూర్తి రాజు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బదుగు కృష్ణ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ను శనివారం బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని ఖాజీపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంతెన కృష్ణమూర్తి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి రాజు మాట్లాడుతూ అఖండ భూమి దినపత్రిక అధికారులకు ప్రజలకు మధ్య ఒక వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పత్రిక ద్వారా తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అఖండ భూమి దినపత్రిక ప్రభంజనం నూతన వరవడి సృష్టిస్తుందని ప్రజల గొంతుకగా నిలుస్తూ సామాజిక న్యాయం ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తెస్తూ పాఠకుల ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తూ విశ్వాసాన్ని సంపాదించుకుందని ప్రశంసించారు భవిష్యత్తులో మరింతగా ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## కిర్లంపూడి సి వి రామన్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరంలో ఉన్న సి వి రామన్ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ శరకణం జయరాం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకొని వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ శరకణం జయరామ్ మాట్లాడుతూ అన్ని పండుగల కన్నా సంక్రాంతి పండుగకు విశిష్ట ప్రాధాన్యత ఉందన్నారు.ఇది మతానికి సంబంధించిన పండగ కాదని,మన పూర్వీకులకి సంబంధించిన పండగ అని విద్యార్థులకు వివరించారు.సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ద్వారా నేటి తరానికి సంస్కృతి,సంప్రదాయాల విశిష్టత తెలుసుకోగలరన్నారు.ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా కిర్లంపూడి పరిసర ప్రాంత ప్రజలకు, తల్లిదండ్రులకు,విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యా సంస్థ ప్రాంగణంలో విద్యార్థినిలతో కలసి భోగీ మంట వేసి మంట చుట్టూ నృత్యాలు చేసి సంబరాలు జరిపారు.పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా స్కూల్ ని అలంకరించారు.గాలిపటాలు ఎగురవేసి కేరింతలు కొట్టారు.విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.రంగవల్లుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.అలాగే వివిధ రకాల పిండి వంటలతో సహపంక్తి భోజనాలు చేసి ఐక్యతను చాటారు.

## సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందించిన ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీర్రాజు అనే రాజు కుమార్తె ప్రశాంతి ఇటీవలే కాకినాడలో ప్రమాదవశాత్తు తలకి బలమైన గాయం ఏర్పడి కాకినాడ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం పొంది నందున వారికి నర్సీపట్నం ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కౌన్సిలర్ రాజేష్ బాబు సారధ్యంలో సీఎం సహాయ నిధి కింద కేసిన కుర్తి ప్రశాంతికి 35 వేల రూపాయలు చెక్కుని శనివారం అయ్యన్న చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అయ్యన్న కుటుంబానికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని అయ్యన్న కుటుంబం పేదల పక్షాన ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ గన్నవరం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సింగంపల్లి సన్యాసి దేముడు తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం యువజన విభాగం అధ్యక్షులు పోలిపర్తి సాయి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాములపాడులో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన

### బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే, నందికొట్కూరు.



**నందికొట్కూరు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలు బానిసలు కాకుండా క్రీడలు పట్ల ఆశక్తి ఉండాలంటూ, సూచించారు. అలాగే యువకులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## రాజేష్ బాబు ని కలిసిన వీర్రాజు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కేసిన కుర్తి రాజు ఇటీవల తన కుమార్తె ప్రమాదవశాత్తు గాయపడినందున ఆమెకు వైద్య ఖర్చు నిమిత్తం గతంలో ఆర్థిక సహాయం అందించిన రాజేష్ బాబుని శనివారం వీర్రాజు కలవడం జరిగింది ఈ సందర్భంగా రాజేష్ బాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అయ్యన్న చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది . దీనికి కేసును కుర్తి రాజు రాజేష్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## అఖండ భూమి పత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించిన కే అంకమ్మరావు ? ఏవో. పి బాలు నాయక్.



**పుల్లల చెరువు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి సంచలన దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్లను వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రిన్సిపల్ కే అంకమ్మరావు ఏవో. పి బాలు నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే అంకమ్మరావు మాట్లాడుతూ పత్రిక రంగంలో తనదైన శైలితో ముందుకు సాగుతూ, ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తున్న అఖండ భూమి సంచలన జాతీయ దినపత్రిక పత్రికా రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా ఏవో పి బాలు నాయక్ మాట్లాడుతూ అఖండ భూమి దినపత్రికఅధికారులకు ప్రజలకు మధ్య ఒక వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పత్రిక ద్వారా తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేస్తుందనిఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అఖండ భూమి దినపత్రిక ప్రభంజనం సృష్టిస్తుందనిప్రజల గొంతులగా నిలుస్తూ సామాజిక న్యాయం ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తెస్తూ పాఠకుల ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తూవిశ్వాసాన్ని సంపాదించుకుందని ప్రశంసించారు భవిష్యత్తులో మరింతగా ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలం శ్రీ కొలనుభారతి అమ్మవారి క్షేత్రంలో వసంత పంచమి మహోత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

### ముఖ్యఅతిథిగా.. గిత్త. జయసూర్య, ఎమ్మెల్యే, నందికొట్కూరు.




**నందికొట్కూరు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** కొత్తపల్లి మండలంలోని శ్రీ కొలనుభారతి అమ్మవారి క్షేత్రంలో శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 23-01-2026న నిర్వహించనున్న వసంత పంచమి మహెూత్సవంకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ముఖ్యఅతిథిగా శ్రీశైలం దేవస్థానం ఈవో,ఆర్డీవో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, మహెూత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, పారిశుధ్యం, భద్రత చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నారాపురెడ్డి, సర్పంచ్ శేఖర్, ఇతర గ్రామ మరియు మండల నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబా





**చిలకలూరిపేట జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి సంబరాలలో భాగంగా యడ్లపాడు మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా సహకారంతో బోయపాలెం కబడ్డీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ ను మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. మొత్తం 16 టీములు పాల్గొనటానికి రాగా మొదటి పోటీ నాదెండ్ల టీమ్ వర్సెస్ చోడవరం టీముల మధ్య జరుగుతుండగా రెండు టీముల సభ్యులను పరిచయం చేసుకొని పోటీలను మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా పోటీలను ప్రారంభించారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా కబడ్డీ టోర్నమెంట్ను నిర్వహిస్తున్న బోయపాలెం కబడ్డీ కమిటీని అభినందిస్తున్నానని, పోటీల్లో పాల్గొన్న టీం సభ్యులు అందరూ స్నేహపూర్వక వాతావరణంలో, సోదర భావంతో కలిసిమెలిసి టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీఅధ్యక్షుడు ఎస్ కె.రాజు, ఉపాధ్యక్షుడు బద్దుల నరసయ్య, మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె. బుడే మండల కార్యదర్శి ఎస్.కె.పండు టిడిపి నాయకులు వి శ్రీనివాస్, ఎస్.కె జాన్, ఎస్ కె అల్లాబక్షు, వడ్డేపల్లి శ్రీనివాస్ రావు,వంక దారి శివరామకృష్ణ, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పోటీలను తిలకిస్తున్నారు.

## పోలిన సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామానికి చెందిన గ్రామ మాజీ టిడిపి అధ్యక్షులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిన సత్యనారాయణ ఇటీవల మృతి చెందడంతో శనివారం ఆయన దశదిన కర్మ జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుమారులు వెంకట్రావు, రఘురాం సురేష్ లను పరామర్శించి వారి కుటుంబాలు ప్రగాఢ సానుభూతి తెలియ జెసి సత్యనారాయణ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, నాయకంపల్లి సొసైటీ చైర్మన్ పాలకుర్తి ఆదినారాయణ, నాయకంపల్లి పుష్కర నీటి సంఘం అధ్యక్షులు పాలకుర్తి లక్ష్మీపతిరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి చందు, పోలిన ఆంజనేయులు, దావీదు, ఉండవల్లి బూరయ్య, ఈడుపుగంటి ఉప్పరయ్య, ఉండవల్లి సూర్యనారాయణ, పోతుల దుర్గయ్య, చావా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు





**(రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు, జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** రేపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర రెవిన్యూ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలను మండలంలోని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో అడ్వాన్స్ హ్యాపీ బర్త్డే అంటూ విషెస్ చెబుతూ మరోవైపు ఊరు వాడ తమ అభిమాన నాయకుడికి ఫ్లెక్సీల ద్వారా శుభాకాంక్షలు చెబుతూ ఒక విధంగా పార్టీ శ్రేణులలో పండగ వాతావరణం నెలకొంది. జనవరి 10 శనివారం అనగాని సత్య ప్రసాద్ జన్మదిన వేడుకలకు గ్రామాల్లోని ప్రతి వీధి నుండి కార్యకర్తలు పసుపు జెండాలతో ర్యాలీలుగా రేపల్లె బయలుదేరి వెళ్లారు. గజ మాలలు ,పూల బొకేలు, శాలువాలు, మిఠాయిలతో బైకులు ఆటోలు కార్లు తదితర వాహనాలతో వందల సంఖ్యలో ర్యాలీలుగా తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి వెళ్లడం కార్యకర్తల లో నూతన ఉత్తేజాన్ని నింపడమే కాకుండా మరపురాని అనుభూతులను సైతం మిగిల్చింది. చెరుకుపల్లి నుండి దివి రాంబాబు, ఎంఆర్కె ఆధ్వర్యంలో ఆరంబాక నుండి పీతా వెంకటేశ్వర్లు,ఆధ్వర్యంలో గూడవల్లి నుండి మల్లాది రామకృష్ణ,ఆధ్వర్యంలో తూర్పు పాలెం పూషడపు కుమారస్వామి,ఆధ్వర్యంలో రాంబట్లపాలెం పిట్టు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ర్యాలీలుగా బయలుదేరి వెళ్లి అన్నగారికి విశేష రైతులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, పలువురు ప్రముఖులు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## వలసంపేట నుండి ఊట మళ్ల వరకు శరవేగంగా తారు రోడ్డు పనులు

స్పీకర్ అయ్యన్న చొరవతో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వలసంపేట అనే దార గంగవరం నుండి ఊట మళ్ల వరకు రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంవల్ల కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో తారు రోడ్డుకి నిధులు మంజూరు చేయగా శరవేగంగా తారు రోడ్డు పనులు ప్రారంభించి ఏకే అగ్రహారం నుండి కోటమళ్ళ వరకు ఈ రోడ్డు వేయడం వల్ల నాతవరం మండలం నుండి గొలిగొండ మండలం వెళ్లడానికి గిరిజన గ్రామాల నుండి నర్సీపట్నం వెళ్లడానికి వడపర్తి మీదగా వెళ్లడానికి సులభతరంగా ఉంటుందని రోడ్డుని సకాలంలో వేయడానికి నిధులు మంజూరు చేసిన అయ్యన్నపాత్రుడు కి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ రోడ్లుని పట్టించుకోకపోవడం వల్ల అస్తవ్యస్తంగా తయారయ్యాయని అటువంటి రోడ్లకు మహర్దశ పట్టించిన కూటమి నాయకులకు ఈ ప్రాంత ప్రజలు అర్థం వ్యక్తం చేస్తున్నారు

## అఖండ భూమి దినపత్రిక నూతన వరవడి

ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను శనివారం బాపట్ల జిల్లాపిట్టల వాని పాలెం మండలం లోని ఖాజీపాలెం గ్రామంలో పిట్టల వాని పాలెం మండలం వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీఎంపీపీ దెందుకూరి సీతారామరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎంపీపీ రామరాజు మాట్లాడుతూ అఖండ భూమి దినపత్రికఅధికారులకు ప్రజలకు మధ్య ఒక వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పత్రిక ద్వారా తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేస్తుందనిఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అఖండ భూమి దినపత్రిక ప్రభంజనంనూతన వరవడి సృష్టిస్తుందనిప్రజల గొంతుకగా నిలుస్తూ సామాజిక న్యాయం ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తెస్తూ పాఠకుల ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తూవిశ్వాసాన్ని సంపాదించుకుందని ప్రశంసించారు భవిష్యత్తులో మరింతగా ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారుపార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## టిట్కో గృహ సముదాయాలలో మన ఇల్లు మన సంక్రాంతి కార్యక్రమం ప్రారంభం...

మూడురోజుల పాటు సంక్రాంతి సంబరాలు...




**చిలకలూరిపేట జనవరి 10 (అఖండ భూమి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం పల్లెల పండుగను ప్రతి ఊరు వాడ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఇచ్చిన ఆదేశాల మేరకు,మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనలతో సంక్రాంతి సంబరాలను చిలకలూరిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లో ఉన్న టిట్కో గృహ సముదాయాలలో మన ఇల్లు మన సంక్రాంతి కార్యక్రమాన్ని ప్రారంభించి తొలి రోజు మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని,తెలుగు వారి సంప్రదాయం... పిండి వంటలు, నూతన వస్త్రాలు, పాడి పరిశ్రమలు,ధాన్య సిరులు వెరసి సంక్రాంతి పండుగ ని అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా వివిధ రకాల ఆటల ఈ పోటీలలో పాల్గొన్నారు, రంగ వల్లులను మహిళలు అందంగా తీర్చి దిద్దారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కరిముల్లా, జనసేన నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు సమద్ ఖాన్ ,పలువురు ప్రముఖులు రాజకీయ నేతలు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టత ని నేటి తరానికి అర్థం అయ్యేలా చేయడమే ఈ సంక్రాంతి సంబరాలు ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

## మల్లేపల్లి లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 30 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.. చేసినఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లాగండేపల్లి జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో శివాలయం వద్ద కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని వేద పండితులు చింతా అరుణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పల్లె పండుగ కార్యక్రమం, సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణలు హరిదాసు,సోదెమ్మ, గంగిరెద్దులవారు,రైతు,ఇలా విచిత్ర వేషధారణతోఅలరించారు.విద్యార్థులకుముగ్గులపోటీలు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ముందుగా 30 లక్షల రూపాయలతో మల్లేపల్లిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. విద్యార్థులతో కలిసి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు కొద్దిసేపు డ్యాన్స్ వేసి ఆహుతులను అలరించారు. పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి చాటి చెపుతాయని అన్నారు. ప్రభుత్వం పల్లెల ప్రగతికి కృషి చేస్తుంది అనడానికి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ కూడా పల్లె పండుగ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని మల్లేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కర్ రావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జాస్తి వసంత్, మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి చిన్న శ్రీను, జనసేన ఉభయగోదావరి జిల్లాల కార్యదర్శి రామకుర్తి నరసింహం, ఎర్రంశెట్టి బాబ్జి, సర్పంచి దొమ్మ శ్రీను, బొల్లంరెడ్డి రామకృష్ణ, సుంకవల్లి రాజు, చాగంటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, యలమాటి కాశి, ఇప్పర్ల బాబి, కంటిపూడి రామారావు, కాటేపల్లి భద్రరావు, తెలగారెడ్డి భద్రం, కొల్లు త్రిమూర్తులు, తెలగారెడ్డి ప్రకాష్, పంచికట్ల రామకృష్ణ, చింతపల్లి భద్రరావు, కంచర్ల సుబ్రమణ్యం, గ్రంధి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల, దీపం -2 పథకాలతో మహిళల జీవితాల్లో వెలుగు...

మల్లేపల్లిలో ఉజ్వల పథకం కింద 20 మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ....





**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఉజ్వల, దీపం 2 పథకాలతో మహిళల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగు నింపుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. శనివారం మల్లేపల్లి గ్రామంలో ఉజ్వల పథకం కింద 20 మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఒక్కొక్కరికీ రూ.5వేల విలువైన 20 కనెక్షన్స్ మహిళలకు అందజేసారు. సాధారణ సిలిండర్ కి సైతం రాష్ట్రం రూ.572లు సబ్సిడీ కేంద్రం రూ.310లు సబ్సిడీ కింద అందిస్తున్నాయన్నారు. ఉజ్వల పథకం కింద గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన రాజేంద్రప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ కృషిని ప్రశంసించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. పింఛన్లను రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15వేలను తల్లికి వందనం కింద ఇస్తున్నామన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14వేలు జమ చేశామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఇప్పటికే 450 కి పైగా ముఖ్యమంత్రి సహాయని చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కర్ రావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జాస్తి వసంత్, మల్లేపల్లి సొసైటీ చైర్మన్ డి చిన్న శ్రీను, జనసేన ఉభయగోదావరి జిల్లాల కార్యదర్శి రామకుర్తి నరసింహం, ఎర్రంశెట్టి బాబ్జి, సర్పంచి దొమ్మ శ్రీను, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవల్లి రాజు, చాగంటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, వెలమాటి కాశి, కంటిపూడి రామారావు, కాటేపల్లి భద్రం, తెలగారెడ్డి భద్రం, కొల్లు త్రిమూర్తులు, తెలగారెడ్డి ప్రకాష్, పంచికట్ల రామకృష్ణ, చింతపల్లి భద్రరావు, కంచర్ల సుబ్రమణ్యం, గ్రంధి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకట సూర్య ట్రేడర్స్ నూతన వ్యాపారం సంస్థ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని రాజా వేణి థియేటర్ శ్రీ వెంకట సూర్య ట్రేడర్స్ నూతన వ్యాపార సంస్థ ప్రారంభోత్సవం చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, విశిష్టఅతిథిగా హాజరైన బాలాజీ ఇండస్ట్రీస్ అధినేత కొత్త భైరవ కృష్ణ, ముందుగా షాప్ అధినేతలు టీ మురళి రాజు, టి భాస్కర్ రాజు అతిధులను ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ శ్రీ వెంకట సూర్య ట్రేడర్స్ లో కిరాణా, రైస్ హోల్ సేల్, రిటైల్ గా మావద్ద లభించునని అన్ని రకాల నిత్యవసర వస్తువులు జగ్గంపేట లో ఎక్కడా లేని తక్కువ రేట్లు కె అమ్మబడునని మా వ్యాపార అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరుతున్నామని అన్నారు. ఈరోజునుండి కొన్ని రకాల రైస్ ప్యాకెట్స్ కు స్పెషల్ డిస్కౌంట్ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జగ్గంపేట నగర అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖండ భూమి దినపత్రిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రభంజనం

తెలుగు యువత అధ్యక్షులు నిజాం



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను శనివారం బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని చందోలు గ్రామంలో బాపట్ల నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ నిజాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ నిజాం మాట్లాడుతూ అఖండ భూమి దినపత్రిక అధికారులకు ప్రజలకు మధ్య ఒక వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పత్రిక ద్వారా తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేస్తుందనిఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అఖండ భూమి దినపత్రిక ప్రభంజనం సృష్టిస్తుందని ప్రజల గొంతుకగా నిలుస్తూ సామాజిక న్యాయం ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తెస్తూ పాఠకుల ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తూ విశ్వాసాన్ని సంపాదించుకుందని ప్రశంసించారు భవిష్యత్తులో మరింతగా ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు మురళీకృష్ణరాజు




**ప్రత్తిపాడు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** భీమవరం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది భీమవరం నియోజవర్గ ఇంచార్జ్ చిన్నిమిలి వెంకట రాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు మరియు నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు పాల్గొన్నారు సమన్వయ కమిటీ సమావేశం లో పార్లమెంట్ సెక్రెటరీ పేరిచర్ల నరసింహరాజు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి జిల్లా అధికార ప్రతినిధి కామన నాగేశ్వరరావు మండల అధ్యక్షులు జిల్లా కొండయ్య వీరవాసరం మండల అధ్యక్షులు చవ్వాకుల సత్య నారాయణ టౌన్ ప్రెసిడెంట్ గాది రామరాజు సీనియర్ నాయకులు ఎ ఎస్ రాజు మరియు పార్టీ సీనియర్ నాయకులు కోడె యుగంధర్ యువజన విభాగ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి సందీప్ వైస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులు ఇంటి సత్యనారాయణ బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు డీవీడీ ప్రసాద్ స్టేట్ యువజన విభాగ సెక్రటరీ మానుకొండ ప్రదీప్ స్టేట్ బూత్ కమిటీ సెక్రటరీ ఉమా శంకర్ మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఉపాధి కోసం వలస వెళ్ళి ప్రాణాలు పోగొట్టుకోవద్దు

సామాజిక సేవకుడు, జిల్లా ఆర్టిఐ కో ఆర్డినేటర్ అర్జున్ రెడ్డి



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 10 (అఖండ భూమి న్యూస్):,** కొయ్యూరు మండలం, కొమ్మిక పంచాయతీ, కొప్పుకొండ గ్రామానికి చెందిన యువకుడు బంటు పౌల్ (33) నెల్లూరు జిల్లా, గూడూరు రైల్వే స్టేషన్లో రైలు నుంచి జారి పడి చనిపోయాడని అక్కడ రైల్వే పోలీసులు తెలిపారని అర్జున్ రెడ్డి అన్నారు. మృతునికి ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారని అర్జున్ రెడ్డి అన్నారు. ఈ యువకుడు మరణంతో భార్య పిల్లలు అనాథలు అయ్యారని అన్నారు. దీంతో సామాజిక కార్యకర్త స్పందిస్తూ... యువతీ యువకులు ఉపాధి కోసం వేర్వేరు ప్రాంతాలకు వలస వెళ్తారని, అక్కడ అనుకోకుండా ఏదో కారణం చేత మరణిస్తున్నారని సామాజిక కార్యకర్త ఒ జిల్లా ఆర్టిఐ కో ఆర్డినేటర్ అర్జున్ రెడ్డి అన్నారు. దీంతో కుటుంబ కోల్పోయి, కుటుంబంలో భార్యా పిల్లలు అనాథలుగా మిగిలిపోతున్నారని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, యువతీ యువకులు గ్రామంలోనే నడుం వంచి పనిచేస్తే, ఉపాధి అవకాశాలు లేకపోలేదని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా యవత ఉపాధి కోసం వలసలను తగ్గించేందుకు ప్రణాళికలు చేయాలని అర్జున్ రెడ్డి అన్నారు.

## రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ కూడా కృష్ణారావును పరామర్శించిన బిజెపి నాయకులు

గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు

**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** గత కొంతకాలంగా గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ అనారోగ్యంతో విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ కూడా కృష్ణారావును అల్లూరి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు అరిమల రాజు శనివారం పరామర్శించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతం నుండి వివిధ వ్యాధులతో వచ్చి చికిత్స పొందుతున్న వారిని కూడా పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసాని ఇచ్చారు అలాగే సంబంధిత డాక్టర్లతో మాట్లాడి రోగులు ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎస్టీ సెల్ లో ఉన్న వైద్యులు సిబ్బంది నిరంతరం గిరిజన రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని కోరారు. చికిత్స పొందుతున్న రోగులకు ఎవరికి ఎటువంటి అవసరం ఏర్పడిన సంప్రదించాలని అరిమిల రాజు కోరారు

## అనగాని సత్యప్రసాద్ కు అడ్వకేట్ పరిశా వెంకట్ శుభాకాంక్షలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** మంచితనానికి మారుపేరుగా నిరాడంభారానికి నిలువెత్తు నిదర్శనంగా రేపల్లె నియోజకవర్గ ప్రజల్లో సుస్థిర స్థానాన్ని దక్కించుకొని రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విధంగా హ్యాట్రిక్ విజయం అందుకొని రాష్ట్ర మంత్రి వర్గంలో కీలక పదవిని చేపడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఏకలవ్య శిష్యుడు గా నిలిచి స్నేహానికి ప్రాణమిచ్చే మంచి మిత్రుడు మా అన్న అనగాని సత్యప్రసాద్ కి అడ్వకేట్ ఐ న్యూస్ బాపట్ల రిపోర్టర్ పరిశా వెంకట్ జన్మదిన వేడుకల్లో పాల్గొని పుష్ప గుచ్చం అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు

## అవకాశాలను అందిపుచ్చుకొని ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి..లావు శ్రీకృష్ణ దేవరాయలు

చైతన్య ఎలైట్ స్కూల్లో వింటర్ రోబోటిక్ లీగ్ - 2026 ప్రోగ్రామ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు....



**చిలకలూరిపేట జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక చైతన్య ఎలైట్ స్కూల్లో వింటర్ రోబోటిక్ లీగ్ - 2026 ప్రోగ్రామ్స్ లో ముఖ్య అతిథిగా నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో సృజనాత్మకతతో ప్రదర్శించిన ఆవిష్కరణలను చూస్తే సంతోషంగా అనిపించిందనీ,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒక టీంతో స్పిరిట్ తో పని చేశారు కాబట్టి ఇలాంటి ఆవిష్కరణల ప్రదర్శన సాధ్యం అయ్యిందనీ అన్నారు . విద్యార్థులు కేవలం చదువే కాదు, ఇలాంటి పోటీలు, ఆవిష్కరణల ప్రదర్శనలు, స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొన్నప్పుడే ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా జ్ఞాన సముపార్జన సాధ్యమవుతుందనీ. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను నాలుగు గోడల్లో బంధించకుండా బయట ప్రపంచంలో పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి. గతంలో పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం వస్తుంటే, ప్రస్తుతం సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి జరిగి ఆన్లైన్ లైన్ లో చిన్న మెసేజ్ ద్వారా సమాచారం అందుతున్నది, ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అని చెప్పారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించటం జరిగింది. ఇలాంటి బహుతరమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఈదర గిరీష్ ని అభినందించారు, ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ కాకినాడ ఉపకులపతి సీఎస్ఆర్ కె ప్రసాద్ తదితర అదిరథ మహారథులు పాల్గొన్నారు

# ముదిరాజుల శక్తి రాష్ట్రమంతా తెలిసింది...

**కామారెడ్డి ముదిరాజ్ సంఘ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రమణారెడ్డి ..**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** 2023 నవంబర్ అసెంబ్లీ జనరల్ ఎన్నికల్లో కామారెడ్డి ముదిరాజుల శక్తి రాష్ట్రమంతా దేశమంతా తెలిసిందని ముదిరాజుల ఐక్యత తో వినూత్న తీర్పు కామారెడ్డి లో వచ్చిందని ఆ తీర్పుతో ముదిరాజుల శక్తి దేశం, రాష్ట్రమంతటా రుజువైందని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెప్పారు. శనివారం నాడు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం భవనంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే సొంత నిధులతో సదర్ సంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇచ్చారు. అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యత గొప్పదన్నారు. గత 2023 అసెంబ్లీ జనరల్ ఎన్నికల్లో కామారెడ్డిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను ఓడించారని తనను 7 వేల మెజారిటీతో గెలిపించారని తన జీవితంలో మర్చిపోలేని విషయమని ఎమ్మెల్యే రమణారెడ్డి గుర్తు చేసుకున్నారు. కామారెడ్డి పట్టణం ముదిరాజ్ సంఘం కి సుమారు 30 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు, ఫర్నిచర్ కు సామాగ్రికి సహకరించానని మళ్లీ ఏ అవసరం వచ్చినా తాను నెరవేర్చుతానని చెప్పారు. ముదిరాజులు సంఘటితం కావాలని ఆకాంక్షించారు. ముదిరాజులను బిసి-డి నుండి ఏ గ్రూపులోకి మార్చుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని నెరవేర్చాలని కామారెడ్డి ఎమ్మెల్యే పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గ ముదిరాజుల కు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే రమణారెడ్డి అన్నారు.

ముదిరాజులు పౌరుషము గలవారని మాట ఇస్తే వెనక్కి రారని, మాటకు కట్టుబడి ఉంటారని బిజెపి ఎమ్మెల్యే చెప్పారు. యువతకు ఉపాధి లేక జీవన సమస్య ఎదురవుతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి మాసంలో వస్తున్నాయని, సదర్ సంఘం సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. పట్టణ ముదిరాజ్ సంఘానికి మరిన్ని నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో ముదిరాజులు బిజెపికి సహకరించాలని కోరారు. కామారెడ్డి నియోజకవర్గంలో ముదిరాజులు అత్యధిక సంఖ్యలో ఉన్నారన్నారు. రాజకీయ, ఆర్థిక, విద్య రంగాల్లో ముదిరాజులు ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దాదే బాలరాజు , ప్రధాన కార్యదర్శి సునుగురి భాను ప్రకాష్, ఉపాధ్యక్షుడు బట్టు శ్రీనివాస్, పుప్పాల రామచంద్రం,చిట్యాల రమేష్, పిల్లి మల్లేష్, కాకర్ల శేఖర్, చింతల రమేష్, గొలివడ్డ శంకర్, మంద మనోజ్, కాకర్ల ఆశయ, లచ్చోలసత్యం తదితరులు పాల్గొన్నారు.

# పండగ పేరుతో జూదం, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు హెచ్చరిక.**



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** మండలంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఏగ్రామంలోనైన జూదం, కోడిపందాలు, చిత్తులాటలు నిర్వహిస్తే అలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవటం తప్పదని కొయ్యూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సి ఐ తెలిపిన ప్రకటనలో పేర్కొంటూ జూదం కోడిపందాలు ఆడటం చట్ట విరుద్ధం అని పోలీస్ హెచ్చరికలను విస్మరించి ఎక్కడైనా కావాలని వీటిని నిర్వహిస్తే ఎంతటి వారైనా చర్యలు తీసుకోవటమే కాక కేసులు నమోదు చేయటం తప్పదన్నారు. గత అనుభవాల దృష్ట్యాలో ఉంచుకొని ఈ ఏడాది మండల పరిధిలో పందాలు ఎట్టిపరిస్థితిలో జరగకుండా ప్రత్యేక నిఘా, గస్తీ చర్యలు చేపట్టడం చేసినట్టు సి ఐ ఈ ప్రకటనలో తెలిపారు. పోలీస్ హెచ్చరికలు కాదని ఎవరైనా, ఏ గ్రామంలో కానీ, రహస్య ప్రదేశాల్లో కానీ నిర్వహించేందుకు ప్రయత్నించినా పాల్గొన్నా,ప్రొస్తాయించినా లేదా ఆర్థిక సహకారం అందించినా ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తప్పవని సి ఐ తెలిపారు. వాహనాలు, నగదు, కోళ్ళు స్వాధీనం చేసుకోవడం తప్పదని హెచ్చరించారు. ప్రజలు అందరూ సాంప్రదాయాలు,సం సంస్కృతి పేరుతో చట్టవిరుద్ధం కార్యక్రమాలకు పాల్పడవద్దని స్పష్టంగా హెచ్చరించారు. పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సి ఐ విజ్ఞప్తి చేశారు.

# రక్తదాతలు దేవుళ్ళతో సమానం

**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..**

**రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న..**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** రక్తదాతలు దేవుళ్ళతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదాతల స్ఫూర్తితో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలను నిలపాలి రక్తదాతలు దేవుళ్ళతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదాతల స్ఫూర్తితో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలను నిలపాలని రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న అన్నారు. శనివారం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు పడిపోవడంతో కామారెడ్డి రెడ్ క్రాస్ సహకారంతో కామారెడ్డి బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాతలు ఆపద సమయంలో వారి రక్తాన్ని దానం చేస్తూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారు అన్నారు. కామారెడ్డి జిల్లా రక్తదాతలు ఆపద కాలంలో చేదోడు వాదోడుగా ఉంటూ రక్తదానం చేస్తూ ముందుకెళు న్నారన్నారు. రక్తదాతలు మంచి మనసున్న మహారాజులన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ ఎన్ సీ సి విద్యార్థులు, సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు పలువురు రక్తదాతలకు మెమంటూ అందజేసి సత్కరించారు. కార్యక్రమం నిర్వహించడానికి ముందుకు వచ్చిన బ్లడ్ డోనర్స్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, జనరల్ సెక్రటరీ మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ లను రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న అభినందించారు. కార్యక్రమానికి సహకరించిన చింతల లక్ష్మిపతి తో పాటు, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సలహాదారు కేతు రమణారెడ్డి, కిరణ్, మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్లతో పాటు టెక్నీషియన్ లు ప్రమోద్, ఈక శ్రీనివాస్ రావు, సంధీపని కళాశాలల ఉపాధ్యాయులను, ఎన్ సీ సి ప్రభుత్వ, సాందీపని విద్యార్థులను మెమొంటోలు అందజేసి సన్మానించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన పద్మశాలి సంఘం నాయకులు.....



**రాజపేట జనవరి 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలోని మార్కండేయ పద్మశాలి సంఘం భవన ఆవరణలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ముద్రించిన 2026 క్యాలెండర్ను పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యతతో సమాజానికి ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సామాజిక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. పద్మశాలి సంఘ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఇటీవల గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా ఎన్నికైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పలువురిని శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన

**మండల విద్యాశాఖాధికారి పి. ఆంజినేయులు**



**యర్రగొండపాలెం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్యవైశ్య ప్రముఖులు, విద్యాకమిటి మాజీ చైర్మన్ గోళ్ళ వీర వెంకట సుబ్బారావు రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ 2026 ను ఎర్రగొండపాలెం విద్యాశాఖాధికారి పి.ఆంజినేయులు శనివారం ఆవిష్కరించారు. గోళ్ళ వీర వెంకట సుబ్బారావు ఇంట్లో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమం కు విశ్రాంత ఉపాధ్యాయులు పి.లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఆంజినేయులు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందాలు,వెలుగులు నింపాలని,నూతన సంవత్సరం లో ప్రతి ఒక్కరూ గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు నిరంతరం ప్రయత్నం చెయ్యాలని అన్నారు. గోళ్ళ వీర వెంకట సుబ్బారావు సామాజిక సేవల్లో ,దాతృత్వం లో ముందుటారని ,విద్యాపరంగా,ఏ సహాయం అడిగిన వెంటనే స్పందిస్తారని ,ఈ నూతన సంవత్సరం లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి సమజాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పాటు ను అందించాలని అన్నారు. గోళ్ళ వీర వెంకట సుబ్బారావు మాట్లాడుతూ త్వరలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని మార్చిలో జరగబోయే 10 వ తరగతి పరీక్షలలో ప్రతి పాటశాలల్లో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని అన్నారులిఈ కార్యక్రమంలో పి. లక్ష్మీనారాయణ, కాసులనాటి అమరేశ్వర ప్రసాద్,శంకర రెడ్డి,జ్యోతి ప్రసాద రావు,కృష్ణారావు,నబి సాహెబ్,దేశా నాయక్,దాదా భాష,మస్తాన్ రావు,కలాం, శేషారావు, యస్ . యమ్.సుభాని , శివారెడ్డి, శ్రీనివాసరావు,సుబ్రహ్మణ్యం, అంకన్న, రామ మోహన్ రావు పాల్గొన్నారు.

# సమ్మక్క,సారలమ్మ"ని దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ కుటుంబం



**భూర్గంపహాడ్, జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఆలయ గౌరవ మర్యాదలు,సంస్కృతుల ప్రకారం..మేళ తాళాలతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు. మన తెలంగాణా ప్రత్యేక గిరిజన సంస్కృతి తెలియజేసే మేడారం మహా జాతర జనవరి 28 నుండి 31 వరకు జరగనుంది.ఈ జాతరకు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్న బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత - రామకొండారెడ్డి దంపతులు,వారి కుమార్తెలు కామిరెడ్డి మహాలక్ష్మి, కామిరెడ్డి మైథిలి,వారితో పాటు పోతురెడ్డి గోవింద రెడ్డి,నాగమణిల కుటుంబం,బిజ్జం శ్రీకాంత్ రెడ్డి- ప్రసన్నల కుటుంబం మరియు బంధుమిత్రులు పాలొన్నారు.

# ఎడ్ల పందెములకు డాక్టర్ మన్నే రవీంద్రకి ఆహ్వానం



**యర్రగొండపాలెం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ది నా యర్రగొండపాలెం నియోజకవర్గం లో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ న జాతీయ స్థాయి లో జరగబోయే ఎడ్ల పందెములకు డాక్టర్ మన్నే రవీంద్ర ని ఆహ్వానిస్తున్న...యర్రగొండపాలెం మండల వైస్సార్సీపీ కన్వినర్ ఏకుల ముసలా రెడ్డి మరియు చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి గారు,వైస్సార్సీపీ నాయకులు.

# తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్షులుగా దొడ్లి మోహన్**





**- కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దొడ్లి మోహన్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి దశరథ్, ఉపాధ్యక్షులుగా మోతి రామ్ నాయక్, సురేష్ గౌండ, నర్సింలు, సహకార దర్శులుగా ఉప్పల సాయిలు, మధు, బన్సీలాల్ తోపాటు 12 మంది సభ్యులుగాను ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతుల పక్షాన పోరాటాలు చేసి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ రాబోయే మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని ఉపాధ్యక్షులు మోతి రామ్ నాయక్ తెలిపారు.

# రెండవ రోజు శత చండియాగం

**-మహిళల సామూహిక కుంకుమార్చన..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల మురళీకృష్ణ ఆలయం వద్ద రెండో రోజు శనివారం రుద్ర సహిత శత చండీ మహాయాగాన్ని వేద పండితులు నిర్వహించారు. ఉదయం నిత్య పూజలు, రుద్రాభిషేకం, చండీ పారాయణాలు, మహా మంగళప్రద చండీ హోమం, పంచసూక్త, రుద్రహవనాధులు, సాయంత్రం మహిళల సామూహిక కుంకుమార్చన, చతుర్వేద సేవ హారతి, మంత్రపుష్పం, చండీ పారాయణలు, తీర్థ ప్రసాద వితరణ జరిగింది. రెండవ రోజు సాయంత్రం వేద పండితులు రుద్ర సహిత శత చండి మహా యాగం గురించి భక్తులకు వివరించారు. చండీయాగం చేయడంవలన కలిగే విశిష్టతను తెలిపారు. లోక కళ్యాణార్థం ఈ శత చండి మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్ శర్మ, సత్యం పంతులు, రాజు పంతులు, వేదాంతం గోపికృష్ణ, వెంకన్న, కిషోర్, సుధీర్ శర్మ, వినీత్ శర్మ, మహాలక్ష్మి పంతులు సంతోష్, రవిచంద్ర, శంకర్ రావు, అరవింద్ శర్మతో పాటు 30 మంది పండితులు పాల్గొన్నారు. నవనాథపురం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ శత చండీ మహాయాగంలో చివరి రోజు ఆదివారం అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు లక్ష్మీ గణపతి రుద్రవనం ఉంటుందన్నారు. కాబట్టి చివరి రోజు ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలనీ సత్యం పంతులు, కిషోర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ మాజీ కార్యదర్శి బారడ్ గంగా మోహన్, సాత్ పుతే నారాయణ, కర్తన్ శ్రీనివాస్, అజ్జాపూర్ రాజ్ కుమార్, జనార్ధన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**జనసేన పార్టీ పాయకరావుపేట ఇన్చార్జ్ బుజ్జి**





**నర్సీపట్నం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న దొరబాబు సౌజన్యంతో నర్సీపట్నంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు తిలకించేందుకు పాయకరావుపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బుజ్జి ముఖ్య అతిథిగా శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కబడ్డీ క్రీడాకారులను అందరిని ఒకే చోటుకు తీసుకొచ్చి పండుగ పూట ఎంతటి చక్కటి వాతావరణంలో పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. శనివారం 8 టీంలు పాల్గొనగా వాటిలో సెమీఫైనల్కు నాలుగు టీంలు ఎంపిక అయ్యాయని తెలిపారు. ఆదివారం సెమి ఫైనల్ ఫైనల్ లో గెలిచిన క్రీడాకారులకు కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలగా నిలిచిన జట్లకు నగదు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన బుజ్జిని అప్పన దొరబాబు దుస్సాల్వతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన పార్టీ టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ లంకా సత్యనారాయణ బైన మురళి మారిశెట్టి రాజా కిరణ్ పైల గణేశు తదితరులు పాల్గొన్నారు

# రామానుజవరం గ్రామ పంచాయతీలో ఉచిత హెల్త్ క్యాంపు విజయవంతం



**మణుగూరు, జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** రామానుజవరం గ్రామ పంచాయతీలో సర్పంచ్ కలం కల్పన ఆధ్వర్యంలో,సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపు విజయవంతంగా నిర్వహించబడిందని సర్పంచ్ కలం కల్పన తెలియజేశారు. ఈ హెల్త్ క్యాంపులో గ్రామ పంచాయతీ పరిధిలోని అనేక మంది ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలోమెడికల్ డాక్టర్ వి.రమణయ్య, స్టాఫ్ నర్సు శ్రీమతి రూప, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ వి.రమేశ్వరావు, ఆసుపత్రి సిబ్బంది నందిని, అలాగే పంచాయతీ సిబ్బంది మరియు,బడిశ సతీష్,ఆశ వర్కర్ నర్సమ్మ,మల్లికాంటి రాములు,చంద్రమ్మ,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణే ముఖ్య లక్ష్యమని,భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ కలం కల్పన తెలియజేశారు.ం

# గెలిచిన సర్పంచులకు సన్మానం

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో..**





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్ లు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో శనివారం నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమన్నారు. గత 10 సంవత్సరాల లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదన్నారు. నియోజకవర్గంలో 80 శాతం సర్పంచ్ లు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే గెలిచారన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచి మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని గెలుచుకోవాలన్నారు. అనంతరం ఐదు మండలాలలో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ఏపీ శ్రీనివాస్ చిన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విట్టం జీవన్, గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్, మండల పార్టీల అధ్యక్షులు చిన్నారెడ్డి, మంద మహిపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మున్నా భాయ్, సర్పంచ్ లు ముక్కెర విజయ్, యాల్ల సాయిరెడ్డి, మనిషా సంజీవ్, లింగారెడ్డి, కొండి గంగాధర్, లావణ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచులకు ఉచితంగ 20 గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

**ఐటిడిఏ చెంచు ప్రెసిడెంట్ నిమ్మల ఈదన్న**



**యర్రగొండపాలెం జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం గాంధీనగర్ పాలుట్ల గూడెముల చెంచులకు ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగ 20 గ్యాస్ కనెక్షన్లు ఇప్పించడము జరిగినది అన్నారు.

# ఖాకీ గుండెల్లో కరుణ -- బీద కుటుంబానికి అండగా నిలిచిన మహబూబ్ నగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య

**అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కృష్ణవేణి కుటుంబానికి మానవతా సహాయం**

**మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీసుల సకాలిక స్పందన**







**మహబూబ్ నగర్. జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో, కృష్ణవేణి అనే బీద మహిళ కుటుంబం సర్వస్వాన్ని కోల్పోయింది. కృష్ణవేణి భర్త ఆంజనేయులు గతంలో మృతి చెందగా, ఆమె కూలి పనులు చేస్తూ అద్దె ఇంట్లో జీవనం సాగిస్తోంది. ఆమెకు 9వ తరగతి చదువుతున్న ఒక కుమారుడు ఉన్నాడు.శనివారం ఉదయం దేవునికి దీపం పెట్టి కూలి పనికి వెళ్లిన సమయంలో, ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో ఆమె నివాసం నుండి ఒక్కసారిగా పొగలు, మంటలు రావడంతో ఇరుగుపొరుగు వారు గమనించి వెంటనే పోలీసులకు మరియు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందగానే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తమ సిబ్బందితో కలిసి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని, ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా, ఇంట్లో ఉన్న బట్టలు, వంట సామాగ్రి మరియు ఇతర గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయి బూడిద అయ్యాయి. ఈ పరిస్థితిని గమనించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబానికి కట్టుకునేందుకు బట్టలు, నెల రోజుల పాటు తినేందుకు సరుకులు, వండుకునేందుకు అవసరమైన వంట పాత్రలను ఖాా వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించి ఆదుకున్నారు. ఆయన చూపిన ఈ మానవీయ సహకారానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ మరియు స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామానికి వెళ్లే దారిని మూసివేసే ప్రయత్నాన్ని అధికారులు అడ్డుకోవాలి

**అధికారులను కోరిన గ్రామ ప్రజలు....**



**రాజపేట జనవరి 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట రాజపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోగల బంటు గూడెం గ్రామానికి వెళ్లే దారి మూసివేసే ప్రయత్నం జరుగుతున్నదని గ్రామ ప్రజలు ఆరోపించారు. శనివారం నాడు 60 కుటుంబాలు వందమంది ఓటర్లు గల కాలనీలో గత 100 సంవత్సరాల నుండి ముత్తాతలు, తాతలు ఇదే దారి వెంట నడుస్తున్నారని తెలిపారు. సంధిల బాలరాజు అనే వ్యక్తి సారీ మూసి వేసే ప్రయత్నం చేస్తున్నారని అధికారులకు అందించిన ఫిర్యాదులో తెలిపారు. దౌర్జన్యంగా గ్రామ ప్రజల మీద కేసులు నమోదు చేసే ప్రయత్నాన్ని చేస్తూ, మాపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు, అతనితో మాకు ప్రాణభయం ఉన్నదని పేర్కొన్నారు....

# హామీ మాట నిలబెట్టుకుని చరిత్ర సృష్టించిన సర్పంచ్ కావాలి రవీందర్

**రుద్రారం ఆమ్లెట్ విలేజ్ రేవెల్లిలో పేదల చేతికి రేషన్ బియ్యం**



**మహబూబ్ నగర్. జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ విలేజ్ రేవెల్లిలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని అక్షరాలా అమలు చేస్తూ సర్పంచ్ కావాలి రవీందర్ రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలో విశేష స్పందన పొందింది. ఈ సందర్భంగా సర్పంచ్ కావాలి రవీందర్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ పాలనలో ముఖ్య ధ్యేయమని, ప్రతి పేద కుటుంబం అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రారం డిప్యూటీ సర్పంచ్ చంద్రశేఖర్, పీఏసీఎస్ డైరెక్టర్ శశిధర్ రెడ్డి, వార్డు మెంబర్ జయపాల్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు సర్పంచ్ చర్యను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

# రోటరీ ఆధ్వర్యంలో ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజెస్ లో ముగ్గుల పోటీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్ కె, ఎస్ ఆర్ కె, వి ఆర్ కే జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకోసం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మాయిలు సాంప్రదాయం ఉట్టిపడేలా రకరకాల ముగ్గులు వేసి వాటిని చక్కటి రంగులతో అలంకరించారు. ఈ సందర్భంగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్

అఖండ భూమి

ఆదివారం 11-01-2026

## కేటీఆర్ పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం



**మహబూబ్ నగర్. జనవరి 10. (అఖండ భూమి న్యూస్ ) :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 12వ తేదీన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఏంబిసి గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రులు డా. సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో వేదిక, పార్కింగ్, భద్రత, తాగునీరు, విద్యుత్, శౌచాలయాల ఏర్పాట్లపై వారు అధికారులకు, పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. సభను విజయవంతం చేయడానికి కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియాలో డైరెక్టర్ విస్తృత పర్యటన

గోలేటి,ఎంవీకే ఓసిలతో ఏరియాకు పూర్వ వైభవం- కె.వెంకటేశ్వర్లు,



**బెల్లంపల్లి జనవరి 10(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి ఏరియాలో శనివారం కె.వెంకటేశ్వర్లు డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం. విజయభాస్కర్ రెడ్డితో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఉదయం జీఎం కార్యాలయంలో అన్నివిభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఖైరిగుర ఉపరితల గని ఉత్పత్తి, ఉత్పాదకతను సమీక్షించారు.ఏరియా కు నిర్దేశించుకున్న వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని సూచనలిచ్చారు. గోలేటి ఉపరితల గని అనుమతులు, పనుల ప్రగతిని తెలుసుకున్నారు. అనంతరం ప్రతిపాదిత ఎంవీకే మెగా ఉపరితల గని పరిధి ప్రదేశాలు, సరిహద్దులను చూశారు.3 ఇంక్లైన్ గ్రామం,మాదారం టౌన్ షిప్లో పర్యటించారు.గోలేటి,ఎంవీకే ఉపరితల గనులు ప్రారంభం అయితే బెల్లంపల్లి ఏరియాకు పూర్వ వైభవం రానుందని డైరెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కృష్ణమూర్తి, ఎస్ఓ టూ జీఎం కె.రాజమల్లు,ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీధర్,ఎస్టేట్ అధికారులు సాగర్, రజినీకాంత్,సర్వే అధికారి నాగరాజు, మేనేజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు...

## డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్‌కు ఘన సన్మానం





**మహబూబ్ నగర్. జనవరి 10. (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ గారి నివాసంలో నవాబ్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాబోయే రాజకీయ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత పటిష్టం చేయాలని సంజీవ్ ముదిరాజ్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కోట్ల రాజేష్, బర్క వెంకటయ్య, చిర్ప సత్యనారాయణ, మడపాటి వెంకట్ నారాయణ, డెలానీ ఆనంద్, గుమర్ల నీలకంఠ, చిర్ప సత్యయ్య, బంక అంజనేయులు, కల్లి నర్సింలు, మార్కెంటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్మిక విభాగం పనిచేస్తుంది

ఎమ్మెల్సీ తీన్మార్ హామి...





**యాదగిరిగుట్ట జనవరి 10. (అఖండభూమి న్యూస్):** కార్మిక హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రాజ్యాధికారం పార్టీ కార్మిక విభాగం నిరంతరం పనిచేస్తుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ, టిఆర్కెవి అధ్యక్షులు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్మిక విభాగం కమిటీ పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కంపెనీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం టిఆర్కెవి నిరంతరం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు సుదగాని హరిశంకర్ గౌడ్, టి ఆర్ కె వి నాయకులు పల్లెర్ల స్వామి, గంధమల్ల రవి, నల్ల అశోక్, మారుపాక సుధాకర్, పుప్పాల నరేష్ కుమార్, చింతపండు ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## మల్లికార్జున భ్రమరాంబిక కళ్యాణ మహోత్సవానికి విరాళం అందజేసిన శశిధర్ ఫౌండేషన్....





**మోటకొండూర్ జనవరి 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారి పేట మధిర గ్రామం అయిన తుంబాయి గ్రామ ప్రజలు నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్ల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు, భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయ నిర్మాణం, కళ్యాణ మహోత్సవానికి తుంబాయి గ్రామానికి బాబు కూడా శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్రాంరెడ్డి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్వేతారెడ్డి, తారారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## కోడి పందాల పాత నేరస్తుల బైండోవర్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కోడిపందాలు ఆడే పదిమంది పాత నేరస్తులను ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ శనివారం తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఆర్మూర్, ఆలూర్ పరిధిలో సంక్రాంతికి కోడిపందాలు, జూదం ఆడితే ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 కు కాల్ చేసి చెప్పాలని, ఫోన్ చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్ హెచ్ ఓ తెలిపారు.

## భాషతలో భోగి సంక్రాంతి కనుమ సంబరాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 10 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో శనివారం భోగి సంక్రాంతి కనుమ సంబరాలను జరుపుకున్నామని పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ చెప్పారు. పాఠశాల ప్రాంగణంలో సాంప్రదాయబద్ధంగా గంగిరెద్దు ఆటలతో, పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా ప్రత్యేకంగా అలంకరించి భోగి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా భోగి మంటలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి భోగి పండుగలకు సంబంధించిన పాటలు, జానపద నృత్యాలు చేసి అలరించాలన్నారు. ఈ పండుగల ద్వారా పాత ఆలోచనలను విడిచిపెట్టి, కొత్త ఆలోచనలను విద్యార్థులకు స్వాగతం పలికే సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే ఈ వేడుకల లక్ష్మని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## ఇబ్రహీంబాద్‌లో 18 ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**హన్వాడ. జనవరి 10. (అఖండ భూమి న్యూస్):** హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ గ్రామంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎం. సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అదనంగా మంజూరైన 18 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్యాట సత్యారెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ శివన్న స్వరూపరెడ్డి, నాయకులు ఎం. గంగిరెడ్డి, వన్నాడ అంజన్న, ప్యాట కృష్ణారెడ్డి, ప్యాట ఎల్లారెడ్డి, ఎస్. బాల్‌రెడ్డి, పాలమూరి యాదయ్య, ప్యాట చెన్నారెడ్డి, ప్యాట కరుణాకర్‌రెడ్డి, కాలే నరేందర్, సి. రామస్వామి, జి. వంశీ గౌడ్, జోగు చెన్నయ్య, అలుగుమీది రాములు, బొవ్వి బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడుముక్కలాటలో నలుగురి అరెస్ట్




-8500 రూపాయలు స్వాధీనం..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ లో పేకాట ఆడుతున్నారని సమాచారంతో వెళ్లి చూడగా మూడుముక్కలాడుతున్న మేతరి నవీన్ నాగరాజు హన్వాతే రాములు కేశపురం నవీన్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 8500 రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ శనివారం తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

సర్పంచ్ సత్యనారాయణ...



**యాదగిరిగుట్ట జనవరి 10. (అఖండభూమి న్యూస్):** క్రీడలతోనే మానసిక ఉల్లాసన్న సాధ్యం అని మల్లాపూర్ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలో మల్లాపూర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడల పోటీల కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఒత్తిడి వాతావరణంలో క్రీడల ద్వారా శరీర దారుఢ్యం, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి దోహదపడుతుందని అన్నారు. క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించి, తమ పేరు ప్రతిష్టలతో పాటు తమ ప్రాంతాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిన్న బాలరాజు, మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు, వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, శిఖ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గౌడ మల్లేష్, కర్రె మధు పాండు, యువజన సంఘం నాయకులు కర్రె సిద్ధులు, గోపి జానీ, భోగ శేఖర్, గోపి రంజిత్, క్రీడాకారులు, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ కు సన్మానం



**- కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** బిబిపేట్ మండలంలోని జనగామ అంబేద్కర్ కమిటీ హాల్ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శనివారం గ్రామ ఉపసర్పంచ్ పాత స్వామి, వార్డు మెంబర్ వంశీని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, బాబు, అంబేద్కర్ సంఘం సభ్యులు యాదగిరి, ఆకుల రాములు, ఆకుల ప్రవీణ్, పాత గంగరాజు, వినోద్ కుమార్, రాజు, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విషం తాగి దంపతుల ఆత్మహత్యాయత్నం

-ఇద్దరి పరిస్థితి విషమం..

-ఆసుపత్రికి తరలించిన పోలీసులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, వేల్పూర్ మండలం పడగల్ పడగల్ ఎక్స్ రోడ్ వద్ద నివసించే దంపతులు విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్మూర్ మండలం పెర్కిట్లోని ఓపెన్ వెంచర్లో ఇద్దరు పడుకున్నారని సమాచారం అందడంతో వెళ్లి చూడగా ఇద్దరూ విషయం తాగి ఉన్నారని తెలుసుకొని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. వీరిద్దరూ వడ్డెర కులానికి చెందిన ఆలకుంట రవితేజ (21), భార్య శోభ (20) లు గత మూడు నెలల క్రితం వివాహం చేసుకున్నట్లు తెలిసిందన్నారు. ఏ కారణం చేత విషం తాగారో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## క్రీడల ద్వారా తమలోని నైపుణ్యాలను చాటి చెప్పాలి

ఆలేరు సిఐ యాదాద్రి...



**ఆలేరు జనవరి 10.(అఖండభూమి న్యూస్):** క్రీడల ద్వారా తమలో దాగివున్న నైపుణ్యాన్ని బయటి ప్రపంచానికి చాటి చెప్పాలని ఆలేరు సిఐ యాలాద్రి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, బజరంగ్ యూత్ అధ్యక్షులు సీసా సాయికుమార్, సభ్యులు కంసాని మహేష్, బరిగే వెంకటేష్, మొరిగాడి భాను, తోట వినయ్ కుమార్, శివ, సాయి, కాసుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు...

## అంగరంగ వైభవంగా శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**యానాం/తాళ్లరేవు జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** తాళ్ళరేవు మండలం సుంకరపాలెం మరియు యానం శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి గిరిధర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ముందుగానే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి గిరిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు అలాగే భోగి పళ్ళు గొబ్బెమ్మలు భోగి మంటలతో సంబరాలను ఘనంగా నిర్వహించారు.అలాగే హరిదాసు సోదమ్మ మరియు బుడబుక్కలు ,సంక్రాంతి లక్ష్మీ వివిధ వేషధారణలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.చిన్నారులకు భోగిపళ్ళు సంబరాన్ని కనుల పండగగా విజయలక్ష్మి గిరిధర్ నిర్వహించారు.విద్యార్థులు గాలిపటాలు పోటీలో,విద్యార్థులకు రంగవల్లి పోటీలు నిర్వహించి విద్యార్థుల ఆనందోత్సవాలు కేరింతల నడుమ భోగి మంటను వెలిగించారు శ్రీ చైతన్య స్కూల్ వాతావరణము సంక్రాంతి శోభతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో యానం మరియు సుంకరపాలెం పాఠశాలడీన్ తోట వెంకటరత్నం, యానాం పాఠశాల డీన్ మద్దింశెట్టి శేషగిరిరావు పట్టుపంచెలు ధరించి కోడిపందేలను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎ జి యం-యం.వి సురేష్,పిఠాపురం రీజనల్ ఇన్చార్జ్- పిల్లా శ్రీనివాస, ఎ ఒ కుమార్, ప్రైమరీ ఇన్చార్జ్- ఉషారాణి విజయలక్ష్మి,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అన్నపూర్ణ, మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పండుగలు పర్వదినాలు మనిషి జీవన విధానంలో అంతర్భాగమని వీటిని పాఠశాలలో జరుపుకోవడం వలన విద్యార్థులలో సంఘీభావం పెరుగుతుందని సంస్కృత సంప్రదాయాలు విలువ తెలుస్తుందని తెలియజేశారు.

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే..



**దేవరకద్ర జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 12 న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర పాలమూరు పర్యటన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి దిశ నిర్దేశం చేశారు. శనివారము నియోజకవర్గ పరిధిలో అన్న సాగర్ గ్రామంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 12 న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా భూత్పూరు మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భూత్పురు మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## 13, లేదా 14,న రాష్ట్ర మంత్రులు దేవరకద్రకు రాక..







**దేవరకద్ర జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 13 లేదా 14న దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, వస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, రఘు వర్మ, అర్జున్ చారి, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు మున్సిపాలిటీ కేంద్రంలో సిసి రోడ్డు మరియు ఐమాక్స్ లైట్లు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని వారు చెప్పారు.

## ఎన్నికల డిటి అధికారి బదిలీ..



**దేవరకద్ర, జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల డిటి అధికారిగా విధులు నిర్వహిస్తున్న స్వప్న శనివారం ప్రస్తుతం మిడ్జిల్ మండల కేంద్రానికి తాసిల్దార్ గా బదిలీ అయినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మిడ్జిల్ మండల కేంద్రంలో తాసిల్దార్ గా స్వప్న పదవి బాధ్యతలు చేపట్టారు.

## త పోవన్ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి మరియు మకర సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు









**దేవరకద్ర జనవరి 10 (అఖండ భూమి న్యూస్):** స్వామి వివేకానంద జయంతి మరియు మకర సంక్రాంతి సందర్భంగా శనివారము తపోవన్ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొత్తం 42 జట్లకు గాను ఉన్నత పాఠశాల విభాగంలో మొదటి బహుమతి దీక్షిత ఢ టీమ్ కు, రెండవ బహుమతి సాయి వర్ష ఢ టీమ్ కు, మూడవ బహుమతి జ్యోష్న ఢ టీమ్ కు వచ్చాయి. మాధ్యమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి నేహ ఢ టీమ్ కు, రెండవ బహుమతి కీర్తి ఢ టీమ్ కు, మూడవ బహుమతి మేఘ వర్ష ఢ టీమ్ కు వచ్చాయి. ప్రాథమిక పాఠశాల విభాగంలో ప్రణీత ఢ టీమ్ కు, రెండవ బహుమతి అక్షర ఢ టీమ్ కు, మూడవ బహుమతి రిషిత ఢ టీమ్ కు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు , రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి, భార్గవి, తదితరులు పాల్గొన్నారు



# కొత్త లుక్‌తో కిక్ ఇచ్చింది

**మిల్కీ బ్యూటీ తమన్నా సౌత్ ఇండియన్ సినిమాలకు కాస్త దూరం జరిగినట్లు అనిపిస్తున్నా ఆమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా ఎప్పుడూ తెలుగు సినిమాల్లో నటిస్తున్నట్లుగానే అనిపిస్తూ ఉంటుంది.**

మిల్కీ బ్యూటీ తమన్నా సౌత్ ఇండియన్ సినిమాలకు కాస్త దూరం జరిగినట్లు అనిపిస్తున్నా ఆమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా ఎప్పుడూ తెలుగు సినిమాల్లో నటిస్తున్నట్లుగానే అనిపిస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె షేర్ చేసే ఫోటోలు, ఆ ఫోటోలను ఆమె ఫ్యాన్స్ షేర్ చేయడం వంటి కారణాల వల్ల ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. అందుకే తెలుగులో ఆమె సినిమా వచ్చి చాలా రోజులు అయినా కూడా ఆ ఫీలింగ్ అనేది లేదు. అయితే అందమైన ఆమె ఫోటోలను చూసిన సమయంలో మాత్రం స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రాకపోవడం బాధను కలిగిస్తుంది అంటూ కొందరు ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తూ ఉంటారు.





సీనియర్ హీరోలతో కాకుండా యంగ్ స్టార్ హీరోలతోనూ ఆమె సినిమాలు చేయగల సత్తా ఉన్న నటి, అందం ఉన్న బ్యూటీ అనడంలో సందేహం లేదు. మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట జీరో సైజ్ అందంతో మిల్కీ బ్యూటీ తమన్నా ఆ మధ్య ప్రేమ, పెళ్లి అంటూ వార్తలు తెగ వచ్చాయి. కానీ కొన్ని కారణాల వల్ల తమన్నా బ్రేకప్ అయింది. అంతే కాకుండా ఆ బాధ నుంచి బయటకు వచ్చేందుకు తమన్నా ఎక్కువ సినిమాలు, సిరీస్‌లు చేసేందుకు ఆసక్తిగా ఉందంటూ పుకార్లు వచ్చాయి. తమన్నా ఎప్పుడూ ప్రేమ వ్యవహారం గురించి, బ్రేకప్ గురించి మాట్లాడలేదు. కానీ ఆమె ఎప్పటికప్పుడు తన యొక్క పద్ధతిని మార్చుకుంటూనే వచ్చింది. ఆ మధ్య తమన్నా కాస్త బరువు పెరిగింది అనే విషయం అందరికీ తెలిసిందే. ఆమె ఫ్యాన్స్‌లో కొందరు ఆ విషయంలో తమన్నా తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు మిల్కీ బ్యూటీ ఫ్యాన్స్ కోరుకున్నట్లు జీరో సైజ్ కి వచ్చింది. గతంతో పోల్చితే రెట్టింపు అందంగా తమన్నా కనిపిస్తుంది అంటూ అభిమానులు ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో తెగ సోషల్ మీడియాలో కామెంట్స్ చేయడం తెలిసిందే. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? ఐటెం సాంగ్స్‌తో అదరగొడుతున్న తమన్నా ఇప్పుడు తమన్నా తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి స్టైలిష్ డిజైనర్ ఔట్ ఫిట్‌ను ధరించి, లూజ్ హెయిర్ స్టైల్ తో అల్ట్రా మోడ్రన్ ఫోజ్‌లు ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది నిజంగానే తమన్నా ఫోటో షూట్ అయ్యి ఉంటుందా లేదంటే ఏఐ ద్వారా క్రియేట్ చేసి ఉంటారా అంటూ కొందరు అనుమానించేంతగా తమన్నా ఇందులో అందంగా కనిపిస్తుంది. ఈ మధ్య కాలంలో వెండి తెరపై ఈమె ఐటెం సాంగ్స్ చేస్తూ చాలా అందంగా కనిపించింది. ఇప్పుడు ఈ ఫోటోల్లో అంతకు మించిన అందం ఉంది అంటూ తమన్నాను అభిమానులతో పాటు అంతా కూడా ఆకాశానికి ఎత్తుతున్నారు. సాధారణంగా హీరోయిన్స్ ఒక వయసు వచ్చిన తర్వాత అందం తగ్గుతారు. కానీ తమన్నా విషయంలో అది రివర్స్ అయినట్లుగా ఉంది. తమన్నా అందం ఖచ్చితంగా చాలా పెరిగిందని కామెంట్స్ వస్తున్నాయి మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? బాలీవుడ్‌లో వరుసగా నాలుగు సినిమాలు టాప్ లెస్, క్లీ వేజ్ షో చేస్తూ మిల్కీ బ్యూటీ తమన్నా షేర్ చేసిన ఈ ఫోటోలు చాలా స్పెషల్ అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తమన్నా బరువు తగ్గడంతో పాటు, గతంలో మాదిరిగా చాలా అట్రాక్టివ్ మేకోవర్ తో కనిపిస్తోంది అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే లుక్ లో మిల్కీ బ్యూటీ తమన్నా షేర్ చేసిన ఈ ఫోటోలను చాలా మంది షేర్ చేస్తున్నారు. తమన్నా షేర్ చేసిన కొన్ని గంటల్లోనే లక్షకు పైగా లైక్స్ వచ్చాయి. అంతే కాకుండా వేలాది మంది ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ చేశారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా నాలుగు సినిమాలు చేస్తున్న తమన్నా త్వరలోనే తెలుగులోనూ ఒక సినిమాను చేసే అవకాశాలు ఉన్నాయి. లేడీ ఓరియంటెడ్ కథలు వరుసగా వస్తున్నప్పటికీ మంచి కథ కోసం తమన్నా వెయిట్ చేస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

# బాలీవుడ్ కు వెళ్లడానికి కారణమదే!

**కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు.**



కీర్తి సురేష్.. సౌత్ స్టార్ హీరోయిన్ గా వరుస పెట్టి సినిమాలు చేసిన అమ్మడు ఓ వైపు హీరోయిన్ గా కమర్షియల్ మూవీస్ చేస్తూనే మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు. పెళ్లి తర్వాత స్లో అయిన కీర్తి బండి మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట అయితే కీర్తి చెప్పడమైతే చెప్పారు కానీ పెళ్లి తర్వాత అమ్మడు కొత్త సినిమా సైన్ చేయడానికి చాలానే టైమ్ తీసుకున్నారు. కీర్తి ఆల్రెడీ పెళ్లికి ముందు కమిట్ అయిన సినిమాలు రిలీజ్ అవుతున్నాయి తప్పించి ఇంతకుముందులా వరుస పెట్టి సినిమాలనైతే లైన్ లో పెట్టడం లేదు. రీసెంట్ గా మిస్కిన్ తో కలిసి చేయబోయే సినిమాను తప్పించి మరో సినిమాను అనౌన్స్ చేయలేదు కీర్తి. ఇంకా చాలా జర్నీ చేయాలి దీంతో కీర్తి కెరీర్ లో స్పీడు తగ్గించారా లేక పెళ్లి తర్వాత అమ్మడికి అవకాశాలు రావడం లేదా అనుమానాలు అందరిలోనూ ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినిమాల గురించి, నెక్ట్స్ చేయబోయే మూవీస్ గురించి మాట్లాడారు కీర్తి సురేష్. ఇండస్ట్రీలో తాను ఇంకా చాలా జర్నీ చేయాల్సి ఉందని, అందుకే తొందరపడి సినిమాలు చేయడం లేదని తెలిపారు. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? కొత్త జర్నీని ఆస్వాదిస్తున్నా ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనా ప్రాధాన్యమున్న సినిమాలు చేసేలా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటున్నానని, బాలీవుడ్ లో చేసిన బేబీ జాన్ తన కెరీర్లోనే కొత్త ఛాప్టర్ అని, తనను ఛాలెంజ్ చేసే క్యారెక్టర్లు, కొత్త కథల కోసం మాత్రమే తాను బాలీవుడ్ కు వెళ్లానని, అక్కడ వర్క్, కల్చర్ చాలా కొత్తగా ఉన్నాయని, అవన్నీ తెలుసుకుంటూ కెరీర్లో కొత్త విషయాలను నేర్చుకుంటున్నానని, ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేస్తున్నా అని కీర్తి పేర్కొన్నారు.

# మూడు నెలలిస్తే ప్రభాస్ తో ముగింపే!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ', 'రాజాసాబ్' చిత్రాల షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ', 'రాజాసాబ్' చిత్రాల షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రెండు సినిమాలకు ఏక కాలంలో డేట్లు కేటాయించి ముగిస్తున్నాడు. 'రాజాసాబ్' మరో నెల రోజుల్లో చిత్రీకరణ పూర్తి కానుంది. అటుపై ఆ సినిమాకు సంబంధించి ప్రభాస్ పెద్దగా స్ట్రెయిన్ అవ్వాల్సిన పనిలేదు. అనంతరం 'స్పిరిట్' కూడా మొదలు పెట్టాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. ఇప్పటికే డేట్లు కూడా కేటాయించారు. ఇది మొదలయ్యే లోపు షూటింగ్ కూడా ఓ కొలిక్కి వస్తుంది. అనంతరం కూడా మొదలు పెట్టాలని డార్లింగ్ ప్లాన్ చేసుకుంటున్నాడు. మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట యంగ్ డైరెక్టర్ సిద్దంగా: మరి యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మకి ప్రభాస్ ఇచ్చిన మాట సంగతేంటి? అంటే స్పిరిట్ మధ్యలో ప్రశాంత్ వర్మ దూరేలా కనిపిస్తున్నాడు. ఈప్రాజెక్ట్ ను కన్నడ నిర్మాణ సంస్థ హోంబలే ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్తో నిర్మించడానికి రెడీ అవుతుంది. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రశాంత్ వర్మ ప్రీ విజువలైజేషన్ పనులు పూర్తి చేసాడు. సినిమాలో వచ్చే ప్రతీ షాట్ ని డిజైన్ చేసి రెడీగా పెట్టుకున్నాడు. ప్రభాస్ ఎప్పుడు వస్తే అప్పుడు పట్టాలెక్కిం చాలని ఎదురు చూస్తున్నాడు. షూటింగ్ కి సంబంధించి ప్రభాస్ నుంచి కూడా ఎక్కువగా డేట్లు అవసరం లేనట్లే కనిపిస్తుంది. %ూశ్రీంశీ =ఖుఽ% - ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? అదే జరిగితే ఒప్పందం రద్దు: కేవలం మూడు నెలలు ఇస్తే షూట్ పూర్తి చేసే ప్రణాళిక తన వద్ద సిద్దంగా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో %-%స్పిరిట్%-% తో పాటు తన సినిమాను కూడా పట్టాలెక్కించాలనే ప్రపోజల్ ని డార్లింగ్ వద్దకు తీసుకెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. ప్రభాస్ ఒకే చేస్తే గనుక వచ్చే ఏడాదే మొదలు పెట్టే అవకాశం ఉంటుంది. కానీ అందుకు ఛాన్సెస్ చాలా తక్కువగానే ఉన్నాయి. ఎందుకంటే %-%స్పిరిట్%-% మొదలైన నాటి నుంచి మరో సినిమా షూటింగ్ చేయకూడదు అన్నది సందీప్ రెడ్డి వంగా కండీషన్. ఆ ప్రకారమే ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది. %ూశ్రీంశీ =ఖుఽ% - మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? రాజీపడే టైపు కాదు: మళ్లీ ఇప్పుడా బాండ్ ని ప్రభాస్ బ్రేక్ చేస్తే కథ మరోలా ఉంటుంది. సందీప్ రెడ్డి ఎంత మాత్రం రాజీ పడే టైపు కాదు. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతోనే తానేంటో పాన్ ఇండియాకి చూపించాడు. స్టార్ హీరోలే అతడితో సినిమాలు చేయడానికి క్యూలో ఉన్నారు. స్పిరిట్ స్టోరీ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రభాస్ కోసమే కొన్ని నెలలుగా ఎదురు చూస్తున్నాడు. మధ్యలో మరో సినిమా చేసే అవకాశం ఉన్నా? డిస్టర్బ్ కాకుడదని ఇంకొన్ని నెలలైనా ఎదురు చూసేలా ఉన్నాడు. అలాంటి డైరెక్టర్ మధ్యలోకి ప్రశాంత్ వర్మ వస్తానంటే? ఊరుకుంటాడా!



# మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట

**సినిమా ఇండస్ట్రీలో అత్యంత కీలకమైన వారు నిర్మాతలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. నిర్మాత అనేవాడు లేకుంటే ఖచ్చితంగా ఇండస్ట్రీ అనేదే ఉండదు.**

సినిమా ఇండస్ట్రీలో అత్యంత కీలకమైన వారు నిర్మాతలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. నిర్మాత అనేవాడు లేకుంటే ఖచ్చితంగా ఇండస్ట్రీ అనేదే ఉండదు. హీరోలు ఒకరు కాకుంటే మరొకరు ఉంటారు. కానీ నిర్మాత మాత్రం కచ్చితంగా ఉండాలి. దర్శకుల కంటే ముఖ్యంగా నిర్మాతలకు ప్రధాన స్థానం ఇండస్ట్రీలో ఇవ్వాలి. కానీ ఇండస్ట్రీలో నిర్మాతకు సముచిత న్యాయం, గౌరవం దక్కడం లేదు. నిర్మాతలు కేవలం డబ్బు ఇచ్చే మిషన్ మాదిరిగా మారి పోయాడు. పైగా ఎవరికి ఎంత కావాలంటే అంత తీసుకోవడం మామూలు అయింది. ముఖ్యంగా హీరోలు, దర్శకులు తమ పారితోషికం కాకుండా తమ పరివారం అంటే డ్రైవర్, వంట వాడు, మేకప్ ఆర్టిస్ట్, మేనేజర్, హెల్పర్స్, బాడీ గార్డ్స్ ఇలా ఎంతో మందికి నిర్మాత చేత డబ్బులు ఇప్పిస్తున్నారు. హీరోలు తమ వ్యక్తిగత సిబ్బందికి నిర్మాతతో జీతం ఇప్పించడంపై ఇప్పుడు వ్యతిరేకత వచ్చింది. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్.. ఇటీవల బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... స్టార్ హీరోలకు నిర్మాతలు పారితోషికం ఇవ్వడం సరే కానీ, వారి స్టాఫ్ కి కూడా జీతం ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించాడు. హీరోలు వారి స్టార్‌డం అనుసారంగా పారితోషికం అందుకోవచ్చు. కానీ వారి స్టాఫ్ కి ఎందుకు జీతాలు నిర్మాత ఇవ్వాలంటూ ప్రశ్నించడంతో ఇండస్ట్రీ మొత్తం చర్చనీయాంశం అయింది. స్టార్ల ఆధిపత్యం కొనసాగడం మంచిదే, వారి వల్లే సినిమాలకు ప్రేక్షకులు వస్తున్నారు. అంత మాత్రాన వారు ఏం చెబితే అదే అన్నట్లుగా సాగాల్సిన అవసరం లేదు అన్నట్లుగా అమీర్ ఖాన్ తన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఈ విషయం గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. కేవలం బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ సినిమా ఇండస్ట్రీలోనూ ఇది జరుగుతుంది. కనుక మార్పు అంతటా రావాలని డిమాండ్ చేస్తున్నారు. %ూశ్రీంశీ =ఖుఽ% - మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? హర్ష వర్ధన్ రాణే సోషల్ మీడియాలో.. అమీర్ ఖాన్ వ్యాఖ్యలను ఆదర్శంగా తీసుకుని, ఇండస్ట్రీలో మార్పు అవసరం అని భావించి నటుడు హర్షవర్ధన్ రాణే స్పందించాడు. తన స్టాఫ్ ఖర్చులను తానే భరిస్తాను అంటూ ముందుకు వచ్చి మరీ ప్రకటించాడు. హీరోల, హీరోయిన్స్ స్టాఫ్ ఖర్చులను తగ్గించడం కాకుండా మొత్తం లేకుండా చూడటం వల్ల నిర్మాత ఖచ్చితంగా పెద్ద రిలాక్స్ ఫీల్ అవుతాడు అని ఆయన కూడా అభిప్రాయం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియా ద్వారా హర్ష వర్ధన్ రాణే ఈ విషయాన్ని గురించి ప్రకటించాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ విషయమై లోతుగా చర్చ జరుగుతున్న సమయంలో ఈయన నుంచి వచ్చిన ప్రకటన అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. హర్ష వర్ధన్ రాణే నిర్ణయాన్ని చాలా మంది సమర్ధిస్తున్నారు. ఇండస్ట్రీలో స్టార్స్ అంతా కూడా ముందు ముందు ఇదే నిర్ణయాన్ని తీసుకోవాలని సగటు సినీ ప్రేమికుడు కోరుకుంటున్నాడు. %ూశ్రీంశీ =ఖుఽ% - మూడు నెలలిస్తే ప్రభాస్ తో ముగింపే! సినిమా నిర్మాతలకు పెద్ద ఊరట సినిమాకు ఏది అవసరం అవుతుందో అది మాత్రమే నిర్మాత ఖర్చు చేయాలి. అలా చేసినప్పుడు మాత్రమే సినిమా బతుకుతుంది, నిర్మాత బతుకుతాడు. అనవసర ఖర్చులను నిర్మాత భరించడం ద్వారా బడ్జెట్ దాదాపుగా 25 శాతం ఎక్కువ అవుతుంది. తద్వారా సినిమా విఫలం అయితే నిర్మాత చాలా పెద్ద నష్టం చవిచూడాల్సి వస్తుంది. అందుకే స్టార్స్ డ్రైవర్స్, పర్సనల్ అసిస్టెంట్స్ జీతాలను నిర్మాతలు భరించకూడదు అంటూ ఇండస్ట్రీలో చాలా కాలం నుంచి చర్చ జరుగుతోంది. ఇప్పుడు అమీర్ ఖాన్ ఈ పాయింట్ లేవనెత్తడంతో చర్చనీయాంశం అవుతుంది. దేశం మొత్తం ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. కనుక నిర్మాతలు అన్ని చోట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఏడాది కొత్త నిర్మాతలు వస్తుంటే, పాత నిర్మాతలు కనుమరుగు అవుతున్నారు. వారు ఆర్థికంగా చితికి పోవడం వల్లే కనుమరుగు అవుతున్నారు. ఇలాంటి చిన్న నిర్ణయాలు తీసుకోవడం ద్వారా నిర్మాతలకు పెద్ద ఊరట లభిస్తుంది అనేది విశ్లేషకుల మాట.




# కన్ఫమ్.. ప్యారడైజ్ వాయిదా!

**ఈ ఏడాది మార్చి చివరి వారానికి టాలీవుడ్ నుంచి రెండు క్రేజీ మూవీస్ బాక్సాఫీస్ పోరుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.**

ప్యారడైజ్ వాయిదా!ఈ ఏడాది మార్చి చివరి వారానికి టాలీవుడ్ నుంచి రెండు క్రేజీ మూవీస్ బాక్సాఫీస్ పోరుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మూవీ పెద్దితో పాటు నేచురల్ స్టార్ నాని సినిమా ది ప్యారడైజ్ ఆ వీకెండ్‌ను రిలీజ్ కోసం ఎంచుకున్నాయి. వీటిలో ఏదో ఒకటి రేసు నుంచి తప్పుకుంటుందనే ప్రచారం సాగినా.. రెండు చిత్ర బృందాలూ ఆ డేట్‌కే కట్టుబడి ప్రోమోలు రిలీజ్ చేస్తూ వచ్చాయి. ఈ మధ్య కూడా పెద్ది, ది ప్యారడైజ్ టీమ్స్ కొత్త పోస్టర్లు రిలీజ్ చేసి వాటి మీద విడుదల తేదీలను ప్రకటించాయి.కానీ ఇప్పుడు నాని మూవీ రేసు నుంచి తప్పుకోనున్నట్లు వెల్లడైంది. స్వయంగా నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ది ప్యారడైజ్ మూవీకి సంబంధించి సగమే చిత్రీకరణ పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటిదాకా 60 రోజుల షూట్ జరిగినట్లు ఆయన వెల్లడించారు.ఇంకా ది ప్యారడైజ్‌కు సంబంధించి 60 రోజుల చిత్రీకరణ మిగిలి ఉందని సుధాకర్ చెరుకూరి ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఆల్రెడీ జనవరిలో వారం రోజులు గడిచిపోయాయి. ఇక్కడి నుంచి 60 రోజుల చిత్రీకరణ అంటే.. మార్చి 26న సినిమాను రిలీజ్ చేయడం అసాధ్యమే. ఐతే ఆ డేట్ నుంచి వాయిదా పడడం పక్కా అయినప్పటికీ.. వేసవి సీజన్‌ను మాత్రం వదిలపెట్టబోమని సుధాకర్ సంకేతాలు ఇచ్చారు. సమ్మర్లోనే మంచి డేట్ చూసి ఈ సినిమాను రిలీజ్ చేస్తామన్నారు. మొత్తానికి చరణ్‌తో నాని బాక్సాఫీస్ పోరు ఉండదని తేలిపోయింది.ఇక రామ్ చరణ్ సినిమా అయినా చెప్పిన డేట్‌కు వస్తుందా రాదా అన్నదే తేలాల్సి ఉంది. తాజాగా ఏఆర్ రెహమాన్ పుట్టిన రోజు సందర్భంగా విషెస్ చెబుతూ రిలీజ్ చేసిన పోస్టర్లో మార్చి 27నే పెద్ది వస్తుందని మేకర్స్ కన్ఫమ్ చేశారు. ఐతే పాన్ ఇండియా స్థాయిలో భారీగా రిలీజ్ చేయాల్సిన సినిమాకు ఈ నెలాఖరులోపు షూట్ పూర్తి చేస్తేనే ఆ డేట్‌ను అందుకోవడం సాధ్యమవుతుంది. లేదంటే పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లు పూర్తి చేసి మార్చి నెలాఖర్లో రిలీజ్ చేయడం కష్టమవుతుంది.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559